ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
సోమవారం 22 జూలై 2024 | 5


శనివారం ఇలా..



బ్యారేజీ వద్ద చిక్కుకున్న డ్రెడ్జింగ్ పడవ

- గాయత్రీ ర్యాంపు నుంచి కొట్టుకొచ్చిన పడవ
- బయటకు లాగేందుకు ప్రయత్నించి విఫలం
- నేడు తొలగించేందుకు ఏర్పాట్లు

7


ధవళేశ్వరం బ్యారేజీ మొదటి గేటు వద్ద చిక్కుకుని నీటిలో మునిగి ఉన్న పడవ


గోదారి ఉరుకులు.. పరుగులు : కొవ్వూరు గోష్పాదక్షేత్రం వద్ద ఆదివారం గోదావరి ఉధృతి

ఉగ్ర గోదారి

తగ్గిన వాన.. పోటెత్తిన గోదావరి

- ఉరుకులు.. పరుగుల ప్రవాహం
- మొదటి హెచ్చరిక దిశగా వరద
- 8.63 లక్షల క్యూసెక్కులు విడుదల
- ఎగువ నుంచి భారీగా నీరు
- అంతకంతకూ పెరుగుతున్న ఉధృతి
- మరో పక్క పొంగుతున్న ఎర్రకాల్వ
- నిడదవోలు,నల్లజర్ల మండలాల్లో నష్టం
- 16,789 హెక్టార్లలో పంటలు మునక
- గోదావరి ఘాట్లు మూసివేత


గోష్పాదక్షేత్రంలో కలెక్టర్ ప్రశాంతి పరిశీలన

రాజమహేంద్రవరం, జూలై 21 (ఆంధ్రజ్యోతి)/కొవ్వూరు : వానలు తగ్గాయని ఊపిరిపీల్చుకుంటే.. గోదావరి తీరప్రాంత ప్రజలను వరద భయపెడుతోంది... నిన్నటి వరకూ వానలు ఎప్పుడు తగ్గుతాయోనని ఎదురు చూసిన ప్రజానీకం.. ఇప్పుడు వరదెప్పుడు తగ్గుతుందోనని చూస్తున్నారు.ఈ ఏడాదిలో తొలిసారి గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎగువ ప్రాంతాల నుంచి దిగువకు విపరీతంగా వరద నీరు వచ్చిపడుతుండడంతో అఖండ గోదావరి పరవళ్లు తొక్కుతూ ప్రమాదకరంగా ప్రవహిస్తుంది.ఉపనదులైన ప్రాణహిత, ఇంద్రావతి, సీలేరు, శబరి నదులు పొంగి భారీగా వరదనీరు గోదావరిలో వచ్చి చేరడంతో క్రమక్రమంగా వరద పెరుగుతుంది. ఎప్పటికప్పుడు ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని పూర్తిగా సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటిమట్టం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే దిశగా వరదనీరు పెరుగుతోంది. తెల్లా రేసరికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ కావొచ్చని ఇరిగేషన్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు బ్యారేజీ నీటిమట్టం 10.10 అడు గులకు చేరింది. పాండ్ లెవల్ 13.75 మీటర్లుగా ఉండి ఉధృతంగా ప్రవహిస్తోంది. బ్యారేజినుంచి రాత్రి 12 గంటలకు 8,63,535 క్యూసెక్కుల ప్రవాహం సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.ప్రవాహం 10 లక్షల క్యూసెక్కులు దాటినా, బ్యారేజి నీటిమట్టం 11.75 అడుగులకు చేరినా మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. భద్రాచలం వద్ద ఆదివారం గంటలకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రాత్రి 12 గంటలకు 45 అడుగుల నీటిమట్టం దాటేసింది. అర్థరాత్రి ఒంటి గంటకు 46.61 అడుగుల వరకూ చేర వచ్చని హైదరాబాద్‌లోని లోయర్ గోదావరి డివిజన్ సీడ బ్యూసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓ బులిటెన్ జారీ విడు దల చేశారు. ఈ నేపథ్యంలో గోదావరి తీర ప్రాంత ప్రజలు భయాందోళన చెందుతున్నారు.దిగువన పెరుగుతున్న వరదతో బిక్కుబిక్కుమంటున్నారు. ఇసుక ర్యాంపు లకు ఎక్కడికక్కడ గట్లను తవ్వేయడంతో ఏటిగట్లు బలహీనపడ్డాయని భారీగా పెరుగుతున్న వరదతో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయపడుతున్నారు.కొవ్వూరు గోష్పాదక్షేత్రం, రాజమహేంద్రవరం పుష్కర ఘాట్, కోటిలింగాల ఘాట్, గౌతమి ఘాట్లలోని ప్రధాన స్నానఘట్టాలు పూర్తిగా నీట మునిగాయి. గోష్పాదక్షేత్రం ప్రధాన స్నానఘట్టంలో ఉన్న శివలింగం, నంది విగ్రహాలను ముంచెత్తుతూ వరద ప్రవాహిస్తుంది. ఉప్పొంగి ప్రవహిస్తున్న వరద గోదావరిని చూడడానికి ప్రజలు అధిక సంఖ్యలో చేరుకుంటున్నారు. సాధారణంగా రెండో ప్రమాద హెచ్చరిక వరకూ జిల్లాలో పెద్ద ఇబ్బంది ఉండదు.లంకలు మునిగిపోతాయి. అక్కడి జనాన్ని తరలించ వలసి ఉంది. గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఘాట్లలోకి ఎవరినీ స్నానాలకు వెళ్లకుండా నియంత్రణ చర్యలు చేపట్టారు.రాజమహేంద్రవరం,కొవ్వూరు డివిజన్లలోని ఘాట్లలో సోమవారం నుంచి సచివాలయ, ఇతర ఉద్యోగులను మూడు షిఫ్టులుగా 24 గంటలూ ఉండేటట్లు డ్యూటీలు వేశారు. నాలుగురోజుల నుంచి కురిసిన వాన, కాలు వలు పొంగడం వల్ల మొత్తం 16,789.78 హెక్టార్లలో వరినాట్లు మునిగిపోయాయి. 18 మండలాల పరిధిలోని 225 గ్రామాలకు చెందిన 19166 మంది రైతులకు నష్టం వాటిల్లింది.మరో 59.7 హెక్టార్లలో నారుమళ్లు మునిగిపోయాయి. ఎర్రకాలువ ముంపునకు గురైన నల్లజర్ల, నిడదవోలు మండలాల ఇద్దరు ప్రత్యేకాధికారులను నియమించినట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. శెట్టిపేట గ్రామంలో 500 మందికి పునరావాసం కల్పించినట్టు చెప్పారు. వాన రోజు తగ్గినా చేలు ముంపు నుంచి తేరుకోలేదు. కొన్ని గ్రామాల్లో ఇంకా నీట మునిగే ఉన్నాయి. ఏపీ టూరిజం మంత్రి కందుల దుర్గేష్ న్యూఢిల్లీ నుంచి అధి కారులతో జిల్లాలో పరిస్థితిని సమీక్షించారు.

కరుణించిన వరుణదేవుడు..

రాజమహేంద్రవరం సిటీ, జూలై 21 : జిల్లాలో వర్షం పూర్తిగా తగ్గుముఖం పట్టింది.జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 23.6 మి.మీల వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా 18 మండలాలు ఉండగా 9 మండలాల్లో వర్షం కురువలేదు. అత్యధికంగా గోకవరంలో 5.8 మి.మీ వర్షపాతం.. అత్యల్పంగా సీతానగరం, బిక్కవోలులలో 0.8 మి.మీ వర్షం కురిసింది. కోరుకొండలో 3.8 మి.మీ, రాజమహేంద్రవరం రూరల్‌లో 1.0 మి.మీ, రాజానగరంలో 4.6 మి.మీ, తాళ్ళపూడిలో 1.0 మి.మీ, రంగంపేటలో 3.2 మి.మీ, చాగల్లులో 1.2 మి.మీ, అనపర్తిలో 1.4 మి.మీ వర్షపాతం నమోదైంది.రాజమహేంద్రవరంలో ఆదివారం సాయంత్రం చిరుజల్లులు పడ్డాయి.జిల్లాలో సగటున 1.2 శాతం వర్షపాతం నమోదైంది.

నదిలో ఎవరినీ దిగనివ్వొద్దు

కొవ్వూరు గోష్పాదక్షేత్రం పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి

కొవ్వూరు, జూలై 21 : గోదావరి వరద ఉధృతి అధికంగా ఉన్నందున స్నానఘట్టాల వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో వరద ఉధృతిని ఆదివారం కలెక్టర్ పరిశీలించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని నదీ స్నానాలు చేస్తున్న భక్తులను చూసి స్నానఘట్టాల వద్ద భద్రత చర్యలు చేపట్టాలన్నారు. స్నానాలకు ఎవరూ నదిలో దిగకుండా మునిసిపల్ కమిషనర్, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోదావరి వరద ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ శ్రీవాత్సవకు సూచించారు. ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకుని గోదావరి నదీ ప్రవాహ తీవ్రతకు అనుగుణంగా మండల స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆమె వెంట కొవ్వూరు తహశీల్దార్ కె.మస్తాన్, మునిసిపల్ కమిషనర్ కె.డానియెల్ జోసఫ్, మేనేజర్ జి.రాధాకృష్ణ ఉన్నారు.


జంబుపట్నం వద్ద ఆర్‌అండ్‌బీ రోడ్డుపై ప్రవహిస్తున్న వరదనీరు

ముంచుతున్న బురదకాల్వ

కోరుకొండ, జూలై 21 : వాన తగ్గినా ముంపు వీడలేదు. చేలు ఇంకా చెరువులుగానే ఉన్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి కాలువలకు వస్తున్న వరద నీటి కారణంగా చేలల్లో నీరు లాగడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో వాగులు వంకలు పొంగి బురద కాలువ, అనుబంధకాలువలు ఉప్పొంగుతున్నాయి.దీంతో కోరుకొండ మండలంలోని నరసాపురం, జంబుపట్నం,బూరుగుపూడి, శ్రీరంగపట్న ం, మునగాల,కాపవరం, గుమ్ములూరు, బుచ్చిపేట గ్రామా ల్లో వరి పొలాలు నీట మునిగాయి. పలు ఆర్‌అండ్‌బీ రహదారులపై వరద నీరు ప్రవహించింది. శ్రీరంగపట్నం బురద కాలువ ఉధృతి ఆదివారమూ తగ్గలేదు. మరో రెండు మూడు రోజులు వరకు బురదకాలువ వరద నీరురావొచ్చని అధికారులు అంచనా వేశారు.

ఆసుపత్రికి వెళ్లాలన్నా కష్టమే!


పడవలో ఆసుపత్రికి తరలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

నిడదవోలు, జూలై 21 : ఎటు చూసినా నీళ్లే.. అడుగు తీసి అడుగేయలేం. ఊరంతా వరదనీటిమయం బయ టకు వచ్చే పరిస్థితి లేదు. ఇదిలా ఉండగా ఒక వ్యక్తి అత్యవసర వైద్య సేవల నిమిత్తం రాజమహేంద్రవరం ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చింది. ఈ మేరకు రెవెన్యూ అధికారులకు సమాచారం అందజేయడంతో తక్షణం స్పందించారు. బోట్‌ను ఏర్పాటు చేసి రోగికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. నిడదవోలు మండలం కంసాలిపాలెం గ్రామానికి చెందిన వెలుగుల వెంకటేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. ఎర్రకాలువ వరద కారణంగా ఊరంతా మునిగి పోవడంతో వెళ్లలేని పరిస్థితి. ఈ మేరకు సమాచారం అం దుకున్న రెవెన్యూ అధికారులు మోటారు బోట్‌ను ఏర్పా టు చేసి ఆసుపత్రికి పంపారు. దీంతో బాధిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.


తాళ్ళపాలెం శివారులో వంతెనను తాకుతూ వెళుతున్న ఎర్రకాల్వ


తాళ్ళపాలెంలో నీట మునిగిన పంచాయతీ కార్యాలయం

ముంపులోనే తాళ్ళపాలెం

నిడదవోలు, జూలై 21 : నిడదవోలు మండలం తాళ్ళపాలెం, తిమ్మరాజుపాలెం,కంసాలిపాలెం గ్రామాలు వరద ముంపులోనే ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలంలో ఉన్న నందమూరు అక్విడెక్ట్ వద్ద ఆదివారం సాయంత్రానికి 38.4 అడుగుల ఎత్తునఎర్రకాలువ వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. నందమూరు అక్విడెక్ట్ వద్ద బ్రిడ్జికి సమాంతరంగా ఎర్ర కాలువ వరదనీరు ప్రవహిస్తుంది. దీంతో నిడదవోలు మండలం తాళ్ళపాలెంలో నీరు తగ్గుముఖం పట్టలేదు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటిలోనే చిక్కుకుని ఉన్నారు. పలువురిని పునరావాస కేంద్రాలకు తరలించారు. ప్రతి ఏడాది ముంపుబారిన పడుతున్నామని.. కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

నేడు ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 21: భారీ వర్షాలు, వరదల కారణంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించాల్సిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు చేస్తున్నామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా, డివిజన్, కార్పొరేషన్, మునిసిపాలిటీ, మండలం, గ్రామ స్థాయిలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు చేశామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పునరావాస కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆదేశించారు.


పెరవలి మండలం తీపర్రు వద్ద అధ్వానంగా తయారైన ఏటిగట్టు

గట్టు తెగితే.. గోదారే!

అధ్వానంగా తయారైన ఏటిగట్లు

పెరవలి, జూలై 21 : ఒక వైపు గోదావరి ఉరుకులు.. పరుగులు పెడుతుంటే మరో వైపు గోదావరి పరీవాహక ప్రాంత ప్రజల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.ఎందుకంటే ఏటిగట్లు అంతంతమాత్రంగానే ఉన్నాయి. గత ఐదేళ్లుగా వాటిని పట్టించుకున్న నాథులే లేరు. గోదావరి పరీవాహక ప్రాంతంలో ఇష్టం వచ్చినట్టు ర్యాంపులు వేసుకోవడం తప్ప ఏ నాడూ గట్టు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ఏ వైపు నుంచి ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజానీకం భయపడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం ఏటిగట్లను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో విజ్జేశ్వరం నుంచి సిద్ధాంతం వరకు అధ్వానంగా తయారయ్యాయి.గత ఐదేళ్లలో అక్రమ మట్టి,ఇసుక రవాణాకు లారీలు, ట్రాక్టర్లు గట్లపై విచ్చలవిడిగా తిరిగాయి. ఈ నేపథ్యంలో ఎక్కడికక్కడ గట్లు ధ్వంసం అయ్యాయ. రాళ్ళు లేచి పెద్ద గోతులు పడి వర్షపునీటితో చెరువుల్లా మారాయి. ప్రస్తుతం భారీ వర్షాలు కురవడంతో ఏటిగట్టుపై అక్కడక్కడ అండలు జారి పడుతున్నాయి. గతంలో వర్షాకాలం వచ్చే సమయానికి ఏటిగట్లు పటిష్ట పరిచే కార్యక్రమం నిర్వహించేవారు. గత ఐదేళ్లలో ఆ పని ఎప్పుడూ జరగలేదు. ప్రస్తుతం వరద పెరిగి ఏటిగట్లను తాకితే తట్టుకుంటుందా లేదా అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. ఈ మేరకు అధికార యంత్రాంగం స్పందించి ఏటిగట్లు పటిష్టకు అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉంది.

అర్బన్ బ్యాంక్ కూటమి కైవశం

- కూటమి అభ్యర్థుల విజయదుందుభి
- 12 స్థానాల్లోనూ వారిదే పైచేయి
- ఒక్క స్థానం గెలవలేకపోయిన వైసీపీ
- కూటమికి 70 శాతానికి పైగా ఓట్లు
- వైసీపీ అభ్యర్థులకు 20 శాతమే ఓట్లు
- బ్యాలెట్ పత్రాలతో సాగిన ఎన్నిక
- నేడు చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక



విజయోత్సవ ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసు చిత్రంలో చల్లా శంకర్రావు, అనుశ్రీ సత్యనారాయణ

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలక వర్గ ఎన్నికల్లోనూ తెలుగుదేశం- జనసేన-బీజేపీ కూటమి(ఎన్‌డీఏ) ఘన విజయం సాధించింది. కూటమి మద్దతుతో బరిలోకి దిగిన బ్యాంక్ మాజీ చైర్మన్ చల్లాశంకరరావు ప్యానల్ మొత్తం 12 డైరెక్టరు పదవులను కైవశం చేసుకుంది. 70 శాతానికిపైగా ఓట్లు కూటమికి రాగా సుమారు 20 శాతం మాత్రమే వైసీపీ తరపున పోటీ పెట్టించిన నందెపు శ్రీనివాస్ ప్యానల్‌కు వచ్చాయి. చాలా ఓట్లు చెల్లకుండా పోయాయి. మొత్తం 74,585 ఓట్లలో కేవలం 18,585 ఓట్లు పోలైన సంగతి తెలిసిందే. అందులో కూటమి అభ్యర్థులకే ఎక్కువ ఓట్లు రావడంతో వారిని విజేతలుగా ఎన్నికల అధికారి వి.కృష్ణకాంత్ ప్రకటించారు. కూటమి చైర్మన్ అభ్యర్థి చల్లా శంకరరావుకు 10,005 ఓట్లు వచ్చాయి. ఆయనే మొదటి ర్యాంక్‌లో నిలబడ్డారు. కూటమి సభ్యుడైన జన సేనకు చెందిన కప్పల సూర్యప్రకాశరావు 9838 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచారు.కూటమి సభ్యులు పడాల శ్రీనివాసరావుకకు 9,393 ఓట్లు,పిల్లి శ్యామ్ కుమార్‌కు 9,309 ఓట్లు, యర్రమోతు ధర్మరాజుకు 9,065 ఓట్లు, బుడ్డిగ రవికొండలరావుకు 8,886 ఓట్లు, యాళ్ల వెంకట్రావుకు 8,795 ఓట్లు, పోలాకి పరమేశ్వరరావుకు 8,730 ఓట్లు, ముగిది శ్రీనివాసరావుకు 8,703 ఓట్లు, బిజెపి నుంచి కూటమి సభ్యుడిగా ఉన్న యెనుమల రంగారావు(రంగబాబు)కు 8,568 ఓట్లు వచ్చాయి. మొత్తం 31 మంది పోటీ పడిన సంగతి తెలిసిందే. మూడో నియోజకవర్గం కూటమి అభ్యర్థి దివాన్‌చెరువుకు చెందిన నీలపాల సూర్యసత్యనారాయణ 1314 ఓట్లతో విజయం సాధించారు. ఇక్కడ ముగ్గురు పోటీ చేసినా కూటమి సభ్యుడికే ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఇక రెండో నియోజకవర్గంలో ఒకే నామినేషన్ రావడంతో కాకినాడకు చెందిన కూటమి అభ్యర్థి సింగంపల్లి వెంకట రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు.రాజమహేంద్రరం ఎస్‌కేవీటీలో ఆదివారం ఉదయం 8 గం టల నుంచి రాత్రి వరకు కౌంటింగ్ సాగింది.ఒక్కో అభ్యర్థికి పదేసి ఓట్లు ఉండడంతో బ్యాలెట్ పత్రాలు లెక్కించడానికి చాలా సమయం పట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు జరిగింది. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా ఎన్నికల అధికారులు కౌం టింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చి తీర్పును అంగీకరించకుండా ఈవీఎంలో మోసం జరిగిందని వైసీపీ ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. కానీ బ్యాలెట్ పత్రాలతో జరిగిన ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కూడా ఎన్‌డీఏ కూటమే ఘన విజయం సాధించడం గమనార్హం. వైసీపీ పట్ల జనం విరక్తితో ఉన్నారనే విషయాన్ని ముందే గుర్తించిన వైసీపీ నేతలు జగన్‌బొమ్మ, తమ నేతల బొమ్మలు లేకుండా ప్రచారం చేసినా ప్రయోజనం లేకపోయింది. అంతేకాదు తమ ప్యానల్ సభ్యుల ఓట్ల నంబర్ స్లిప్‌ల మీద చల్లాశంకరావు ప్యానెల్ అని ముద్రించి ఓటర్లను అయోయమానికి గురిచేసి లబ్ధి పొందాలని వైసీపీ చేసిన ప్రయత్నం కూడా ఫలించలేదు. కూటమికి చెందిన చల్లా శంకరరావు సోమవారం మరోసారి చైర్మన్‌గా ఎన్నికకానున్నారు.ఈ మేరకు బ్యాంక్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఉదయం 9 గంటల నుంచి ఎన్నిక జరుగుంది.ఇక్కడ వైస్ చైర్మన్‌ను ఎన్నుకుంటారు.

అవినీతిసొమ్ము కక్కిస్తాం : వాసు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 21 : ది ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కూటమి ప్యానల్‌నే ప్రజలు ఆశీర్వదించారని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల్లో చల్లా శంకర్రావు ప్యానల్ విజయం సాధించడం పట్ల ఎస్‌కేవీటీ స్కూలు ఉన్న నందంగనిరాజు సెంటర్, జాంపేట, ఆజాద్ చౌక్, దేవి చౌక్ మీదుగా ఆర్యాపురం బ్యాంక్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆర్యాపురం బ్యాంక్‌ను గత ఐదేళ్లుగా మాజీ ఎంపీ భరత్ రామ్ అవినీతిమయం చేశాడన్నారు. బ్యాంక్‌ను గాడిలో పెట్టాలని సంకల్పించామన్నారు. కూటమి అభ్యర్థులు ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచారన్నారు. కోఆపరేటివ్ బ్యాంక్‌లో జరిగిన అవినీతి సొమ్మును కక్కిస్తామన్నారు. ర్యాలీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నూతన చైర్మన్ చల్లా శంకర్రావు, జనసేన నగర ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ,నగర అధ్యక్షుడు వై.శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు , డైరెక్టర్లు పోలాకి పరమేసు, యెనుముల రంగబాబు, పడాల శ్రీనివాస్, శ్రీనివాస్ (పెదకాపు), బుడ్డిగ రవికొండలరావు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, మరుకుర్తి రవియాదవ్, మొకమాటి సత్యనారాయణ, కొయ్యల రమణ, యాళ్ళ ప్రదీప్, చాపల చిన్నరాజు, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


విజేతలు వీరే : ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో విజయం సాధించిన చల్లా శంకర్రావు ప్యానెల్ అభ్యర్థులు

నేడు కొవ్వూరు డివిజన్ పరిధిలో

పాఠశాలలకు సెలవు

కొవ్వూరు, జూలై 21 : వరదల కారణంగా సోమవారం కొవ్వూరు డివిజన్ పరిధిలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు సెలవు ప్రకటించినట్టు డీఈవో కె. వాసుదేవరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గోదావరి, ఎర్రకాల్వల వరద కారణంగా కొవ్వూరు డివిజన్ పరిధిలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారు.ఈ మేరకు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు అందించారు. విద్యార్థులకు మాత్రమే సెలవు ఉంటుందని.. ఉపాధ్యాయులు యథావిధిగా పాఠశాలలకు హాజరుకావాలన్నారు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని పాఠశాలలకు సెలవు వర్తించదని అన్నారు. యధావిధిగా పాఠశాలలు పనిచేస్తాయని డీఈవో వాసుదేవరావు తెలిపారు.

అనుమానం..పెనుభూతమై

వివాహిత హత్య

- మిషన్ కత్తెరతో హత్య చేసిన భర్త
- శెట్టిపేటలో ఘటన
- అనాథలైన ముగ్గురు ఆడపిల్లలు

7


ధవళేశ్వరం వద్ద గేట్ల నుంచి దిగువకు ప్రవహిస్తున్న వరదనీరు

గోదావరి ఉగ్రరూపం

- కాటన్ బ్యారేజ్ మొత్తం గేట్లు ఎత్తివేత
- 8,63,535 లక్షల క్యూసెక్కులు దిగువకు
- ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దిశగా..
- చింతూరువద్ద శబరి నీటి మట్టం 39 అడుగులు
- భద్రాచలంవద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- ఎటు చూసినా వరద నీరే ● నిలిచిన రాకపోకలు

ధవళేశ్వరం, జూలై 21: గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువ నుంచి వరద ప్రవాహానికి తోడు దిగువన కుంట వద్ద ఉపనది శబరి నుంచి వరదనీరు గోదావరిలో కలుస్తుండడంతో ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దిశగా నీటిమట్టం పెరుగుతోంది. దీంతో కాటన్ బ్యారేజ్ మొత్తం గేట్లను పూర్తిగా ఎత్తివేసి(అల్‌క్లియర్ పొజిషన్) ఎగువ నుంచి వస్తున్న నీటిని వస్తున్నట్టే దిగువకు విడుదల చేస్తున్నారు. ఆదివారం రాత్రి 12 గంటలకు కాటన్ బ్యారేజ్ నుంచి 8,63,535 క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తోంది. ఈ సమయంలో నీటిమట్టం 10.80 అడుగులుగా నమోదైంది. నీటి మట్టం వేగంగా పెరుగుతుండడంతో సోమవారం నాటికి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 11.75 అడుగులకు నీటిమట్టం చేరవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. భద్రాచలం వద్ద ఆదివారం రాత్రి 12 గంటలకు 45 అడుగులకు నీటిమట్టం చేరింది. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్టు చింతూరు ఆర్డీవో సంబంధిత అధికార్లకు గోదావరి-శబరివరదల పేరిట సమాచారంఅధికారికంగా అందించారు.

ఏజెన్సీలో ఎడతెరపిలేని వాన

- విలీన మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే శిరీషాదేవి
- పునరావాస ఏర్పాట్లు చేస్తున్నాం : ఐటీడీఏ పీవో


భద్రాచలం చింతూరు జాతీయ రహదారిపై చేరిన వరద నీటిలో చిక్కుకున్న లారీ

చింతూరు, జూలై 21: విలీన మండలాల్లో ఆదివారం రోజంతా చినుకులు పడుతూనే ఉన్నాయి. ఆదివారం ఉదయానికి చింతూరు మండలంలో 48.4 మిల్లీమీటర్లు, కూనవరం 14.8 మిల్లీమీటర్లు, ఎటపాక మండలంలో 15.6 మిల్లీమీటర్లు, వరరామచంద్రపురం మండలంలో 18.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. చింతూరు వద్ద శబరి నీటిమట్టం 39 అడుగులకు చేరుకోగా, భద్రాచలంవద్ద గోదావరి సాయంత్రం ఏడుగంటలకు 43 అడుగులకు చేరింది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. ఎగువన వర్షాలు కురుస్తుండడంతో భద్రాచలంలో గోదావరి 48 అడుగుల వరకు చేరుకొనే పరిస్థితి ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. చింతూరు మండలంలో కల్లేరు, ఏజీ కొడేరు, ముకునూరు, రామన్నపాలెం, పెద్దసీతనపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలు దిగ్బంధమయ్యాయి. వరరామచంద్రపురం మండలంలో సీతంపేట, శ్రీరామగిరి, చిన్నమట్టపల్లి, కన్నాయిగూడెం, తుష్టివారి గూడెం, అడవివెంకన్నగూడెం తదితర గ్రామాల నడుమ రహదారులపై వరదనీరు చేరడంతో అటుగా రాకపోకలు పూర్తిగా నిలచిపోయాయి. దీంతో ఆయా ప్రాంత ప్రజలు నాటు పడవలను ఆశ్రయిస్తున్నారు. కూనవరం మండలంలోని కొండ్రాజుపేట టేకులబోరుల నడుమ రహదారిపై వరద నీరు చేరడంతో దాదాపు 15 గ్రామాలకు నేరుగా ఉన్న రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆ ప్రాంతవాసులు చుట్టూ తిరిగి మండల కేంద్రమైన కూనవరం చేరుకుంటున్నారు. ఎటపాక మండలంలోని నెల్లిపాక వీరాయిగూడెం గ్రామాల నడుమ రహదారిపై వరదనీరు చేరింది. ఇదే మండలంలోని గన్నవరంలో వర్షం ధాటికి రెండు పెంకుటిళ్లపై పై కప్పు కూలింది. చింతూరులో సంతపాకల ప్రాంతంలో వరద నీరు చేరింది. దీంతో చింతూరు ఒడ్డువాసులు ఇళ్లు ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు చేరుకుంటున్నారు. ఎమ్మెల్యే శిరీషాదేవి ఆదివారం విలీన మండలాల్లో పర్యటించారు. ఈ మేరకు వరద పరిస్థితిపై ఆమె ఆరా తీశారు. పలువురు ముంపు బాధితులు తమకు టార్పాలియన్లు ఇవ్వలేదన్న విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన టార్పాలియన్లతోపాటు ఇతరత్రా సదుపాయాలను కల్పించాల్సిందిగా సూచించారు. భద్రాచలం చింతూరుల నడమ రహదారిపై వరదనీరు చేరింది. అదేదశలో చింతూరు మీదుగా ఛత్తీస్‌గఢ్ వెళ్లే రహదారిపై సుక్మా జిల్లా ఎర్రబోరువద్ద, చింతూరు మీదుగా ఒడిస్సాకు రహదారిపై కయుగూరు వద్ద వరద నీరు చేరడంతో ఛత్తీస్‌గఢ్, ఒడిస్సా, తెలంగాణ రాష్ట్రాలకు రాకపోకలు నిలచిపోయాయి. మారేడుమిల్లి, చింతూరు ఘాట్ రహదారిపై వర్షం ధాటికి చెట్లు విరిగి పడుతుండడంతో ఆ దిశగా రాకపోకలు కూడా కష్టతరంగా మారాయి. డొంకరాయి జల విద్యుత్‌కేంద్ర రిజర్వాయరు సామర్థ్యం 1037 అడుగులు కాగా ఆదివారం సాయంత్రానికి 1023 అడుగులకు చేరుకుంది.


వరద నీటిలో ఇళ్లకు చేరుకుంటున్న ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు

వరద నీటిలోనే ఇళ్లకు విద్యార్థినులు

చింతూరు, జులై 21: పాఠశాలలకు సెలవులు కేటాయించడంతో పలువురు విద్యార్థులు వరద నీటిలో ఇళ్లకు చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఆదివారం ఈ ఘటన చింతూరులో చోటుచేసుకుంది. వరరామచంద్రపురం మండలంలోని సున్నవారిగూడెం ఆశ్రమ పాఠశాలతో పాటు కూనవరం మండలంలోని ఆదిమ గురుకుల పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులను ఈ రోజు వారి ఇళ్లకు వెళ్లాల్సిందిగా సంబంధిత వసతి గృహ హెడ్‌మాస్టర్, ప్రిన్సిపాల్‌లు సూచించారు. దీంతో విద్యార్థులు పలువురు వయా చింతూరు మీదుగా వారి ఇళ్ళకు చేరుకోవాల్సి వచ్చింది. కాగా వారంతా నీటమునిగిన 30 నెంబరు జాతీయ రహదారి మీదుగా ఇళ్ళకు చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రమాదభరితమైన ఈ తరహా ప్రయాణం సరికాదంటూ సోషల్‌మీడియాలో పలువురు పాఠశాలల బాధ్యుల తీరుపై పెదవి విరిచారు. వారి తల్లిదండ్రుల అభీష్టం మేరకే, అదే దశలో వారి తల్లిదండ్రులతో పాటే తాము ఇళ్ళకు వెళ్లేందుకు విద్యార్థులకు అనుమతి ఇచ్చామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ప్రిన్సిపల్ చెప్పుకొస్తున్నారు. ఈ విషయమై చింతూరు ఏటీడబ్ల్యూవో (అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి) సుజాతను ఆంధ్రజ్యోతి వివరణ కోరారు. ఈ మేరకు స్పందించిన ఏటీడబ్ల్యూవో సుజాత మాట్లాడుతూ కొంతమంది విద్యార్థులు వారి ఇళ్ళకు వరద నీటిమీదుగా చేరినట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. పాఠశాలలకు సెలవులు ఇవ్వాల్సిందిగా సూచించడం జరిగిందని కాగా ఈ విధంగా వరద నీటిమీదుగా ఇళ్లకు పంపించాలన్న ఆదేశాలు ఏ మాత్రం ఇవ్వలేదని ఈవిషయమై పూర్తిస్థాయిలో సమాచారం తీసుకుంటామన్నారు.


గేటు వద్ద మునిగిన ఇసుక నావ, క్రేన్ సహాయంతో నావను లాగుతున్న దృశ్యం



బ్యారేజ్ వద్ద ఇరుక్కున్న డ్రెడ్జింగ్ పడవ

- శనివారం రాత్రి గాయత్రి ర్యాంప్ నుంచి కొట్టుకొచ్చిన పడవ
- బ్యారేజ్ ఒకటో గేటు వద్ద నీట మునక
- పడవను బయటకు తీసే ప్రయత్నాలు విఫలం
- పనులు నిలిపివేత.. నేడు మళ్లీ ప్రయత్నం

ధవళేశ్వరం, జూలై 21: ధవళేశ్వరం బ్యారేజీ వద్ద డ్రెడ్జింగ్ పడవ ఇరు క్కుపోయింది. గాయత్రి ఇసుక ర్యాంపు వద్ద లంగరువేసిన డ్రెడ్జింగ్ పడవ లంగరుతాడు తెగి గోదావరిలో వరదనీటి వేగానికి కొట్టుకు వచ్చి కాటన్ బ్యారేజ్ ఒకటవ గేటుకు అడ్డంగా మునిగిపోయి గేటును నియంత్రించడానికి ఆడ్డంకిగా మారింది.శనివారం రాత్రి 10 గంటల సమయంలో నీటిపై తేలుతూ బ్యారేజ్ వద్దకు కొట్టుకువచ్చిన పడవను ఇరిగేషన్ లస్కర్లు గుర్తిం చి అధికారులకు సమాచారం అందించారు. ఆ సమయంలో పడవ సొంత దారులు వచ్చి ఆ ప్రాంతంలోని గేట్లను దించితే ఒడ్డుకు లాక్కుంటామని కోరారు. గోదావరి ఉధృతంగా ఉండడంతో వల్ల రాత్రి సమయంలో గేట్లను దింపడానికి అధికారులు నిరాకరించారు. పడవ గేట్ల వద్ద కాంక్రీట్ పిల్లర్‌ను ఢీ కొనడంతో కన్నం పడి నావలోకి నీరు చేరి ఆదివారం ఉదయానికి గేటుకు అడ్డంగా మునిగిపోయింది. ఆదివారం ఉదయం స్థానిక మత్స్యకారులు సహాయంతో నావను బయటకు లాగడానికి ఇరిగేషన్ అధికారులు చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదు. దీంతో కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశాలతో ఎన్డీఆర్ఎఫ్ బృందంవచ్చి పరిశీలించింది. సాయంత్రానికి భారీ క్రేన్‌ను రప్పించి పడవను బయటకు తీయడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. చీకటి పడడంతో పనులు నిలిపివేశారు.నీటమునిగిన పడవ ఖరీదు రూ.15 లక్షలు ఉంటుందని సమాచారం.సోమవారం ఉదయం పడవను బయటకు తీసే పనులు చేపట్టనున్నారు.

నీట మునిగిన గండి పోశమ్మ ఆలయం

దేవీపట్నం, జూలై 21: మండలంలో గోదావరి పరివాహక ప్రాంతాలైన కొండమొదలు, తాళ్ళూరు, కచ్చులూరు, మంటూరు, మడిపల్లి, మూలపాడు, అగ్రహారం, దేవీపట్నం, తొయ్యేరు, పూడిపల్లి, పోశమ్మగండి గ్రామాల్లో వరద నీరు పెరుగుతూ వస్తోంది. గత మూడు రోజుల నుంచి మాతృశ్రీ అమ్మవారి ఆలయాన్ని చుట్టుముట్టి ఆదివారం గోపురం పైభాగం వరకు వరదనీరు చేరింది. తాలిపేరు జలాశయం, శబరి తదితర నదుల నుంచి గోదావరికి వరదనీరు చేరి సీతపల్లి వాగు పోటెత్తడంతో నాలుగు పంచాయతీలకు ప్రభుత్వ క్యాంప్ కార్యాలయాలకు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

శాకంబరిగా రత్నగిరి దుర్గలు


శాకంబరి అలంకారంలో దర్శనమిస్తున్న వనదుర్గ

అన్నవరం, జూలై 21: ఆషాఢపౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని రత్నగిరి రక్షకిలుగా పూజలందుకుంటున్న వనదుర్గ, కనకదుర్గ, గ్రామదేవతలైన నేరేళ్లమ్మ, మరిడమ్మ, వాసవీమాతలు శాకంబరిగా దర్శనమిచ్చారు. అమ్మవార్లను దేవస్థానం ఆధ్వర్యం లో అయా ఆలయ కమిటీల పర్యవేక్షణలో వివిధ రకాలైన కూరగాయలతో అలంకరించారు. పాడిపంటలు సమృద్ధిగా పండి కరువు కాటకాలు దరిచేరకూడదని ఈ శాకంబరి అలంకారం నిర్వహిస్తుంటారు.

వైభవంగా సత్యదేవుడి మహావ్రతం


సప్తవర్ణ శోభిత బీజాక్షరాలతో భారీ మహానారాయణ యంత్రం

అన్నవరం, జూలై 21: సత్యదేవుడి సన్నిధిలో స్వామివారి మహావ్రతం ఆదివారంతో ముగిసింది. శనివారం ప్రారంభమై ఆదివారంతో ముగిసింది. దేవస్థానంతో సంబంధం లేకుండా అవదూత దత్తమణి పర్యవేక్షణలో దీనిని నిర్వహించారు. 116మంది రుత్విక్‌లతో 333 చదరపు అడుగుల విస్తీర్ణంలో వృత్తాకారంలో భారీ మహానారాయణ యంత్రాన్ని వివిధ మంత్రోచ్చరణలతో ఏర్పాటుచేసి సప్తవర్ణశోభితంగా అలంకరించి పూజలు నిర్వహించారు. 1500గ్రాముల వెండి అష్టలక్ష్మి కలశం మధ్యలో ఉంచి పూజలు చేశారు. అనంతరం ఈ కలశాన్ని దేవస్థానంకు బహూకరించినట్టు నిర్వాహకులు తెలిపారు. గోత్రనామాలతో కాకుండా లోకకల్యాణమే హద్దుగా నిర్వహించామని దీనివలన క్షేత్రవృద్ధి జరుగుతుందన్నారు.

70 వేల ప్యాకెట్ల సత్యదేవుడి ప్రసాదం విక్రయాలు

తులపులమ్మ లోవ దర్శనానికి వెళ్లి తిరుగుప్రయాణంలో వెళ్లే ఉమ్మడిగోదావరి జిల్లాల లోవ భక్తులు ఆదివారం జాతీయరహదారిపై నమూనాలయం, తొలిపావంచా వద్ద సత్యదేవుడి ప్రసాదాలు కొనుగోలు చేయడంతో రద్దీ నెలకొంది. ఆదివారం ఒక్కరోజు కొండదిగువన కొండపైన సుమారు 70వేలప్యాకెట్లను విక్రయించినట్లు అధికారులు వెల్లడించారు.

కేంద్ర పర్యాటక శాఖ మంత్రితో దుర్గేష్ భేటీ

- రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధిపై చర్చ


కేంద్ర మంత్రి గజ్రేంద సింగ్ షెకావత్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి దుర్గేష్

నిడదవోలు, జూలై 21: రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా పలు ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై కేంద్ర పర్యాటక శాఖామంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను ఢిల్లీలో కలిసినట్టు రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ ఆదివారం పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధిపై చర్చించినట్టు చెప్పారు. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి పలు ప్రాజెక్ట్‌లు చేపట్టేందుకు అనువైన ప్రదేశాలున్నాయని తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని దుర్గేష్ అన్నారు. ఇదిలావుండగా ఢిల్లీ నుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో కాల్ కాన్ఫరెన్స్ నిర్వహించి నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో అధిక వర్షాలు వరదలపై జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. క్షేత్ర స్థాయి నుంచి జిల్లా యంత్రాంగం వరకు ప్రజలకు అందు బాటులో ఉంటూ పునరావాస కేంద్రాల్లో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

న్యాయవాదులు వృత్తిలో నిబద్ధతతో పనిచేయాలి

- టీఎస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సాంబశివరావునాయుడు


జస్టిస్ సాంబశివరావు నాయుడును సత్కరిస్తున్న బార్ అసోసియేషన్

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూలై 21: న్యాయవాదులు వృత్తిలో నిబద్ధతతో పనిచేయాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సాంబశివరావు నాయుడు అన్నారు. స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ భవనం, బుచ్చిరాజు కల్యాణవేదికలో ఆదివారం రామచంద్రపురం బార్ అసోసియేషన్ సభ్యుడి నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా ఎదిగిన జస్టిస్ సాంబశివరావు దంపతులను బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జస్టిస్ సాంబశివరావు మాట్లాడుతూ తాను స్వర్గీయ సీనియర్ న్యాయవాది పిల్లా జానికిరామయ్య వద్ద జూనియర్ న్యాయవాదిగా పనిచేశానన్నారు. ముఖ్యఅతిథి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రవి చీమలపాటి మాట్లాడుతూ ఉన్నత న్యాయస్థానాలు ఇస్తున్న తీర్పులను అధ్యయనం చేయాలన్నారు. దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ కళాశాల వైస్ చాన్సలర్ డాక్టర్ డి.సూర్యప్రకాశరావు మాట్లాడుతూ భారతదేశ న్యాయవ్యవస్థ విశిష్టమైనదన్నారు. సమావేశంలో జిల్లా ప్రిన్సిపల్, సెషన్స్ న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడారు. సీనియర్ న్యాయవాదులు నాగబాబు, ఉండవల్లి గోపాలరావులు జస్టిస్ సాంబశివరావును న్యాయవాదులకు పరిచయం చేశారు. బార్‌అసోసియేసన్ అధ్యక్షుడు పిల్లి మురళి అధ్యక్షతన జరిగిన అభినందన సభలో కార్యదర్శి వాడ్రేవు సాయిప్రసాద్ విశిష్ట అతిథులను ఆహ్వానించారు. కార్యక్రమంలో విశ్రాంత జిల్లా జడ్జి డి.ఎల్.కామేశ్వరి, హైకోర్టు సీనియర్ న్యాయవాది సార్వభౌమారావు, జిల్లా అదనపు జడ్జి ఎం.మాధురి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జిలు నిజాం శారద, నాగేశ్వరరావు నాయక్, బార్ ఉపాధ్యక్షుడు పలివెల సత్యనారాయణ, డీఎస్ఎస్ శర్మ, సత్యవాణి, సీనియర్ న్యాయవాదులు మల్లిడి హరినాదరెడ్డి, ముషిని సర్వారాయుడు, పోలిశెట్టి శ్రీనివాస్, జయశంకర్ పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

నిండు ప్రాణాలు తీసిన..మద్యం మత్తు

- నిందితుడు పాత నేరస్తుడు


పీతా దుర్గా సతీష్, చాట్ల నాగ లక్ష్మణ్ కుమార్‌ల మృతదేహం, ఇన్‌సెట్‌లో ఫైల్ ఫొటోలు

కాకినాడ క్రైం, జూలై 21 : మద్యం మత్తే కొంప ముంచింది. మద్యం సేవించి మితిమీరిన వేగంతో వాహనం నడపడంతో రెండు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. శనివారం అర్ధరాత్రి కాకినాడ కల్పన సెంటర్లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదానికి మద్యం మత్తే మూలకారణంగా పోలీసులు గుర్తించారు. ఈ ఘోర ప్రమాదానికి ప్రధాన కారకుడుగా ఉన్న కాకినాడ రామకృష్ణారావుపేటకు చెందిన చల్లా రామ్మోహన్ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. శనివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పేర్రాజుపేటకు చెందిన పీతా దుర్గా సతీష్ (31), జీజీహెచ్ వెనకాల నీలావారి వీధికి చెందిన చాట్ల నాగలక్ష్మణకుమార్ (34)లు అక్కడికక్కడే దుర్మరణం పాలవ్వగా, వీరి వెనకాలే బైక్‌పై వెళుతోన్న రేచర్లపేటకు చెందిన దుర్గాప్రసాద్ తీవ్రంగా గాయాలపాలై అపస్మారకస్థితిలో జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. రామ్మోహన్ ప్రస్తుతం వైజాగ్‌లో ఉంటున్నాడు. ఇటీవల కాకినాడ తండ్రి ఇంటికి వచ్చాడు. ఇక్కడకు వచ్చి కొత్త కారు కొనుగోలు చేశాడు. శనివారం రామకృష్ణారావుపేటలో స్థానికంగా ఉన్నవారితో ఇతను ఘర్షణకు దిగినట్లు తెలిసింది. మద్యం మత్తులో ఘర్షణకు పాల్పడి అక్కడి నుంచి కారులో యువతి పద్మతో కలసి కారులో కల్పన సెంటర్‌వైపు వేగంగా వచ్చాడు. ఈ క్రమంలో మద్యంమత్తులో ఎదురుగా వెళుతోన్న పీతా దుర్గా సతీష్ (31), చాట్ల నాగ లక్ష్మణకుమార్ (34)లను ఢీకొట్టాడు. అలాగే మరొక బైక్‌పై వెళుతోన్న దుర్గాప్రసాద్‌కు ఢీకొట్టగా, సతీష్, లక్ష్మణ్‌కుమార్‌ల శరీర అవయవాలు విడిపోయి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. దుర్గాప్రసాద్ తీవ్రంగా గాయపడి అపస్మారకస్థితిలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాదానికి కారణం వేగంగా వెళుతోన్న క్రమంలో బ్రేక్ వేయబోయి, ఎక్సలేటర్ రేజ్ చేయడంతో వీళ్లని ఢీకొట్టి డివైడర్‌ని ఢీకొట్టి పల్టీలు కొట్టి కారు బోల్తా పడింది. ఈ ఘోరప్రమాదం చోటుచేసుకుందని ప్రాథమిక దర్యాప్తులో పోలీసులు గుర్తించారు. రామ్మోహన్‌పై సుమారు 15 చోరీ కేసులు ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. ప్రమాదం జరిగిన సంఘటనా స్థలం వద్ద కారు డోర్ నుంచి బయటకు మద్యం బాటిల్స్ రోడ్డుపై పడ్డాయి. ఆదివారం పోలీసులు మార్చురీలో ఉన్న సతీష్, నాగలక్ష్మణ్‌కుమార్‌లకు పోస్టుమార్టమ్ నిర్వహించి మృతదేహాలను బంధువులకు అప్పగించారు. మార్చురీ జరిగే సమయంలో బంధువుల ఆర్తనాదాలతో రోదనలు మిన్నంటాయి. తీవ్ర గాయాలతో అపస్మారకస్థితిలో చికిత్స పొందుతున్న దుర్గాప్రసాద్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. రామ్మోహన్ కోలుకున్న అనంతరం విచారణ నిర్వహించడం జరుగుతుందని కాకినాడ ఎస్‌డీపీవో కె.హనుమంతరావు తెలిపారు.


పిఠాపురం పాదగయ క్షేత్రంలోని స్వయంభూ దత్తాత్రేయస్వామికి లక్ష తులసి అర్చన, శ్రీపాదశ్రీవల్లభ సంస్థానంలో స్వామికి సర్వపుష్పాలతో అలంకారం

దత్తనామస్మరణతో మార్మోగిన పిఠాపురం


- ఆలయాలకు పోటెత్తిన భక్తులు ● భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

పిఠాపురం, జూలై 16: పిఠాపురం పట్టణంలోని పాదగయ క్షేత్రం, శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానంతో పాటు అన్ని దత్తక్షేత్రాలు, సాయిబాబా ఆలయాలు ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. గురుపౌర్ణమి శోభ చేకూరింది. పాదగయలో స్వయంభూగా వెలసిన దత్తాత్రేయస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. లక్ష తులసి అర్చన నిర్వహించారు. సాయంత్రం పల్లకి సేవ జరిగింది. భక్తులు ఆలయం చుట్టూ ప్రదిక్షణాలు చేసి ఔదంబర వృక్షంవద్ద పూజలు చేశారు. పాదగయ ఆవరణలోని అలక్‌నిరంజన్ దత్తబృందావనంలో లక్ష గులాబి అర్చన, లక్షతులసి అర్చన, విశేష పుష్పార్చనలు నిర్వహించారు. పల్లకిసేవ, ఊయలసేవ,సాయినాధునికి విశేష అలంకారం చేశారు. భారీ అన్న దానం నిర్వహించారు. దత్తగురువు వాడ్రేవు శ్రీనివాసరావు పూజాది కార్యక్రమా లు జరిపించారు. ఆలయఈవో, సహాయ కమిషనరు దుర్గాభవానీ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

శ్రీపాదవల్లభ సంస్థానంలో...

పట్టణంలోని శ్రీపాదవల్లభ మహాసంస్థానంలో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, సర్వపుష్పార్చన జరిగాయి. దత్త హోమం నిర్వహించారు. శ్రీపాదశ్రీవల్లభులు, దత్తాత్రేయుడు, నృసింహసరస్వతులకు సర్వపుష్పాలంకారం చేశారు. ఉభయతెలుగురాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్నాటక తదితర రాష్ట్రాలు నుంచి భక్తులు తరలివచ్చారు. ఔదంబర వృక్షానికి కొబ్బరికాయలు కట్టి ప్రదిక్షణలు చేశారు. అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పల్లకిసేవ జరిగింది. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ, లక్ష్మీదేవి దంపతులు ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి సౌజన్య పాల్గొన్నారు.

వెటర్నరీ ఎన్‌జీఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్



ఆలమూరు, జూలై 21: ఏపీ వెటర్నరీ నాన్ గ్రాడ్యుయేడ్ ఫెడరేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా పినపళ్ల పశువైద్యాధికారి ఈదల శ్రీనివాస్‌చౌదరి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం జరిగింది. అధ్యక్షుడిగా ఈదల శ్రీనివాస్ చౌదరి, ఉపాధ్యక్షులుగా కేవీ రామరాజు, రుక్మతరావు, అప్పన్నబాబు, సహాయ అధ్యక్షుడిగా ఎస్.వీర్రాజు, కార్యదర్శిగా సాంబమూర్తి, కోశాధికారిగా ఎం.రామారావు, సంయుక్త కార్యదర్శులుగా ఆర్.శ్రీనివాస్, ఆర్‌వీవీ సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

శెట్టిపేటలో వివాహిత హత్య



నిడదవోలు, జూలై 21: నిడదవోలు మండలం శెట్టిపేటకు చెందిన కురసాల నవ్య (28) ఆదివారం తెల్లవారుజామున హత్యకు గురైంది. మృతురాలి తండ్రి యరగం శ్రీనివాస్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. పెరవలి మండలం అన్నవరప్పాడుకి చెందిన నవ్యతో శెట్టిపేటకి చెందిన తాపీ పనిచేసే కురసాల చిరంజీవికి 12ఏళ్ల క్రితం వివాహమైంది.వారికి ముగ్గురు కుమార్తెలు గీతిక(10), తేజశ్రీ(7), జాహ్నవి(4) ఉన్నారు. నవ్యను చిరంజీవి అనుమానంతో వేధిస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున టైలరింగ్ కత్తెరతో తన కుమార్తెను హత్య చేశాడని శ్రీనివాసు ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఈ సంఘటనపై నిడదవోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇగ్నో కోర్సుల్లో ప్రవేశానికి గడువు పెంపు

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 21 : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో ప్రస్తుత విద్యాసంవత్సరానికి (జూలై 2024 సెషన్) వివిధ దూరవిద్యా కోర్సులతో పాటు ఆన్‌లైన్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువును జూలై 31వరకూ పొడిగించినట్టు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఇగ్నో అధ్యయన కేంద్రం సమన్వయకర్త ఎంఆర్ గౌతమ్ తెలిపారు. యూజీసీ ద్వంద్వ డిగ్రీ ప్రోగ్రాంలకు ఆమోదం తెలిపిందన్నారు. దీని ద్వారా విద్యార్థులు ఒకేసారి రెండు డిగ్రీలు చేయవచ్చని తెలిపారు. సర్టిఫికెట్, డిప్లమో, పీజీ డిప్లమో, డిగ్రీ, అన్ని పీజీ కోర్సుల్లో ఈ నెలాఖరు వరకూ ప్రవేశాలు లభిస్తాయని తెలిపారు.

వాటర్ ట్యాంకులో పడి ఆపరేటర్ మృతి


సలాది రక్షణ ఆనంద్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పంతం నానాజీ

సర్పవరం జంక్షన్, జూలై 21: కాకినాడ అర్బన్ 2వ డివిజన్ బొందగుంటలోగల విజయలక్ష్మి వాటర్ ప్లాంటులో గల వాటర్ ట్యాంకులో పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం వీరవల్లిపాలెంనకు చెందిన సలాది రక్షణ ఆనంద్ (40) కాకినాడ లచ్చిరాజువారి వీధిలో భార్య మాణిక్యాంబ, ఇద్దరు కుమారులతో నివసిస్తున్నాడు. ఇతను బొందగుంటలో గల విజయలక్ష్మి వాటర్ ప్లాంటులో ఆపరేటర్ కమ్ హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం ఉదయం 7 గంటలకు ఇంటి నుంచి బయలుదేరి 8గంటలకు విధుల్లో చేరాడు. వాటర్ ప్యూరిఫికేషన్ ప్రక్రియలో నీటిని పరీక్షించేందుకు వాటర్ ట్యాంకులోకి దిగాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ నీటిలో పడి మృతి చెందినట్లు నిర్వాహకులు మృతుడు తండ్రి రాజేశ్వరరావు, పోలీసులకు సమాచారం అందించారు. బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. తండ్రి సంఘటనా స్థలానికి చేరుకుని కుమా రుడు మృతదేహం చూసి కన్నీరుమున్నీరుగా విలపించాడు. భార్య, ఇద్దరు కుమారులకు న్యాయంచేయాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి న్యా యం చేసే వరకు మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌కి తరలించేదిలేదని ఆందోళన చేశారు. సంఘటనా స్థలానికి సర్పవరం ఎస్‌హెచ్‌వో వైఆర్‌కే శ్రీనివాస్ చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, ప్రమాదానికిగల కారణాలపై వివరాలు సేకరించారు. మృతుని తండ్రి రాజేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టమ్ నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న కాకినాడరూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేయాలని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. వాటర్ ప్లాంటు శుద్ధి చేసేందుకు అనుమతులపై ఉభయ గోదావరి జిల్లాల ఫ్యాక్టరీస్ అధికారితో ఫోన్‌లో మాట్లాడగా ఎటువంటి ప్లాంటు ఏర్పాటుకు అనుమతులు లేవని, క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు సోమవారం అధికారులను పంపిస్తానని సదరు అధికారి ఎమ్మెల్యేకు చెప్పారు. ఈ సందర్భంగా బంధువులు, నిర్వాహకుల మధ్య చర్చలు జరిపి నష్టపరిహారం అందించేందుకు అంగీకరించడంతో మృతదేహాన్ని తరలించారు.

భార్య రొయ్యలకూర వండలేదని.. భర్త ఆత్మహత్య

గొల్లప్రోలు, జూలై 21: భార్య చెప్పిన కూర వండలేదని కోపగించిన భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా చికిత్సకు ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించాడు. కాకినాడ జిల్లా గొల్లప్రోలు పట్టణం రంగప్పచెరువు ఏరియాకు చెందిన బండి బుచ్చిరాజు(25), దుర్గాభవానీకి అయిదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు. స్థానికంగా ఉన్న రైతు కమతంలో పనిచేసే బుచ్చిరాజు శనివారం రాత్రి ఇంటికి వచ్చి తనకు ఆకలి వేస్తుందని తొందరగా భోజనం పెట్టమని అడిగాడు. ఏమి కూర వండావని అడగగా, కోడిగుడ్ల కూర వండుతున్నానని భార్య దుర్గాభవానీ చెప్పింది. తాను ఉదయం వెళ్లేటప్పుడు రొయ్యలకూర వండమంటే ఈ కూర ఎందుకు వండుతున్నావంటూ పొయ్యి మీద కూర పాత్రను గెంటేశాడు. ఇద్దరి మధ్య మాటామాటా పెరగడంతో నూకరాజు ఇంటి నుంచి కోపంగా వెళ్లిపోయాడు. రాత్రి 11గంటల సమయంలో తన భర్త నూకరాజు ఇంటికి వచ్చి లోపలకు వెళ్లి తలుపు వేసుకున్నాడని, చూస్తే ఏదో తాగుతున్నట్లు అనిపించడంతో ప్రశ్నించగా పురుగుల మందు తాగినట్లు చెప్పాడని భార్య దుర్గాభవానీ పోలీసులకు తెలిపింది. దీంతో తన తల్లి సహాయంతో వెంటనే కుంకుడుకాయ రసం తాగించగా వాంతు చేసుకోగా, అక్కడి నుంచి పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో చనిపోయాడు. భార్య ఫిర్యాదు మేరకు గొల్లప్రోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏజెన్సీ సమాచారం

వీడని ముసురు...

● వీరాయిగూడెం- నెల్లిపాకల మధ్య రహదారిపై చేరిన వరదనీరు


నెల్లిపాక- వీరాయిగూడెం గ్రామాల మధ్యలో రహదారిపై వరద నీరు

ఎటపాక, జూలై21: ఏజెన్సీని భారీ వర్షాలు ముంచెత్తు తున్నాయి. వారం రోజులుగా ముసురు వీడడంలేదు. ఈక్రమంలో విరామంలేకుండా కురుస్తున్న వర్షాలకు రహదారులు, పొలాలు కొట్టుకుపోతున్నాయి. మరోవైపు గోదావరి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి వరద క్రమక్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో భద్రాచలం వద్ద ఆదివారంరాత్రి 7 గటంలకు 43 అడుగుల నీటిమట్టం నమోదుకావడంతో అక్కడి అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశా రు. భద్రాచలం వద్ద వరద పెరగడంతో పక్కన ఉన్న ఎటపాక మండలంకు గోదావరి వరద పోటు తగిలింది. వాగుల ద్వారా గోదావరి వరద ఉధతి పెరుగుతోంది. వరద పెరగడంతో వీరాయిగూడెం-నెల్లిపాక గ్రామాల మధ్యలో ప్రధాన రహదారిపై వరదనీరు చేరింది. దాంతో ఈరెండు గ్రామాలకు ఆదివారం మధ్యాహ్నం నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాల దాటికి గన్నవరం గ్రామంలోని ముమ్మినేని సుభద్రకు చెందిన పెంకటిళ్ల వసారభాగం కూలిపోయింది. ఇదే గ్రామంలో రావుల వెంకటేశ్వరావుకు చెందిన కిరణా షాపు గోదాము కుంగి, దెబ్బతింది.

భయం గుప్పిట్లో కూనవరం

కూనవరం, జూలై21: వరదభయంతో మరోసారి కూనవరం వాసులు భయాందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలోని ఉదయభాస్కర్‌కాలనీకి చెందిన దళితులు కోతులగుట్ట పునరావాసానికి తరలివెళ్తున్నారు. గిరిజన గ్రామమైన శబరికొత్తగూడెంతోపాటు మరికొన్ని గ్రామాలకు వరద ఊరివాకిట్లో వచ్చి ఉంది. ఎప్పుడు వరద ముంచేస్తోందోనంటూ గ్రామస్తులు భయపడుతున్నారు. రాత్రికి రాత్రి వరద వస్తే ఏం చేయాలంటూ ఆందోళన చెందారు. మరోవైపు మండలంలో రాకపోకలు స్తంభించాయి. 24గంటలు పాటు జోరువాన కురుస్తుంది. ప్రజలు ఇంట్లో నుంచి బయటకు రాలేకపోయారు.

జోరువానలో ఎమ్మెల్యే పర్యటన

కూనవరం మండలంలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి జోరువానలో పర్యటించారు. ముంపునకు గురయ్యే గ్రామాలను ఆమె ముందుగా సందర్శించారు. మండలంలోని ఉదయభాస్కర్‌కాలనీ, శబరికొత్తగూడెం, కొండ్రాజుపేట, పంద్రాజుపల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు.

వాగుల ఉధృతిపై అప్రమత్తత

వై.రామవరం, జూలై21: గత నాలుగు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాల ప్రభావానికి ఏజెన్సీ ప్రాంతాల్లో కొండవాగులు ఉప్పొంగడంతో ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన వాగులు ఉధృ తి శీర్షికకు అల్లూరి జిల్లాలో అధికారులు అలర్ట్ అ య్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వై.రామవరం ఎంపీడీవో కె.బాపన్నదొర అన్ని పంచాయతీల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. వాగుల వద్దకు ఎవరినీ వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో సిబ్బంది ఆయా ప్రాంతాల్లో ఉన్న కొండవాగులు వద్ద ప్రజలు దరి చేరకుండా చర్యలు చేపట్టారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల ప్రభావానికి చెట్ల కిందకు పాడుబడిన భవనాల వద్దకు ప్రజలు వెళ్లకుండా తగు చర్యలు తీసుకున్నారు.

పెరుగుతున్న శబరి, గోదావరి వరద

● మండలంలో 20 గ్రామాలకు నిలిచిన రాకపోకలు


వరద బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిరీషా

వరరామచంద్రాపురం, జూలై 21 : గోదావరి వరదనీరు పొంగి ప్రవహిస్తోంది. దీంతో మండలంలో దాదాపుగా 20 గ్రామాలకు పైగానే రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో మండల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని వడ్డిగూడెం, వడ్డిగూడెంకాలనీ ప్రజలు సామాన్లు సర్దుకొని వాహనాలపై పునరావాస కేంద్రాలకు వెళుతున్నారు. శ్రీరామగిరి గ్రామస్తులు ముందుగానే శ్రీరామగిరి కొండపై ఏర్పాటు చేసుకున్న పునరావాస కేంద్రాలకు తట్టా, బుట్టా సర్దుకొని తలదాచు కుంటున్నారు. మండలంలోని శ్రీరామగిరి, సీతంపేట గ్రామాలమధ్యలో వరదనీరు రోడ్డుపై చేరుకోవడంతో ఆగ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ఆగ్రమాలకు ఇంజన్‌బోట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని బాదితులు కోరుచున్నారు. చింతరేవుప ల్లి, కన్నాయిగూడెం మధ్యలోను గోదావరి వరదనీరు భారీగా వరదనీరు చేరు కోవడంతో రాకపోకలు స్తంభించాయి. ఒకప్రక్క వర్షం మరోప్రక్క పెరుగుతు న్న గోదావరి, ఈరెండింటి నడుమ వరద బాదితులు తీవ్ర యిబ్బందులు పడు తూ వర్షంలోనే తడుచు కుంటూ సామాన్లతో పునరావాస కేంద్రాలకు తరలిపోతున్నారు.

మండలంలో మొదటిసారిగా ఎమ్మెల్యే పర్యటన

రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీషాదేవి మొదటిసారిగా మండల పర్యటనకు వచ్చారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో గోదావరి వరదలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఎంపీడీవో పణీందర్ మండల నాయకులు పాల్గొన్నారు.

వరదల సమయంలో బాధితులకు అండగా ఉండాలి

ఎటపాక, జూలై 21 : గోదావరి వరద పెరుగుతున్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు అండగా నిలిచి, వారి యోగక్షేమాలు ఎప్పటికప్పుడు తెలుసు కుంటూ వారికి అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే మిరియాల శిరిషాదేవీ, మఠం భాస్కర్ టీడీపీ నాయకులు, శ్రేణులకు సూచించారు. విలీన మండలాల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే శిరీషాదేవీ ఎటపాకలో టీడీపీ నాయకులతో సమావేశమయ్యారు. గోదావరి వరద పెరిగితే ముంపుకు గురయ్యే గ్రామాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు చేపట్టిన చర్యలపై ఆమె ఆరా తీశారు.

పొల్లూరు జలపాతం సందర్శన నిలిపివేత

మోతుగూడెం, జూలై21: గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండగా వాగులు, వంకలు, జలపాతాలు ప్రమాదస్థాయికి మించి పొంగి పొర్లుతుండగా కొద్ది రోజులు పొల్లూరు జలపాతం సందర్శనను అటవీశాఖ అధికారులు నిలిపివేసినట్లు మోతుగూడెం ఎస్ఐ గోపాలరావు తెలిపారు. అదే విధంగా ఘాట్ రోడ్డుపై కొండలు చెట్లు జారిపడే ప్రమాదం ఉందని కలెక్టర్ ఆదేశాలతో రాత్రి 7 నుంచి ఉదయం 6గంటల వరకు ఘాట్‌రోడ్ల ప్రయాణాన్ని నిలుపుదల చేశామన్నారు.

వరదలు తగ్గాక ఒప్పించి పునరావాస కేంద్రాలకు తీసుకొస్తాం

● ఆంధ్రజ్యోతి కథనానికి అధికారుల స్పందన

దేవీపట్నం, జూలై21: తాళ్ళూరు గ్రామస్తులు కొండపై తలదాచుకుంటున్నట్లు ఆదివారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన శీర్షికకు అధికారులు స్పందించారు. తాళ్లూరు గ్రామంలో ఉండిపోయిన గ్రామస్తుల వద్దకు పది రోజుల క్రితమే వెళ్లి పునరావాస కేంద్రాలకు రావాలని కోరినట్లు అధికారులు తెలిపారు. అయితే కాలనీ నిర్మాణం, ప్యాకేజీ విషయం సక్రమంగా లేకపోవడంతో ఇక్కడే ఉంటామని తేల్చి చెప్పడంతో వెనుదిరిగి వచ్చామన్నారు. అయినప్పటికీ వరద ఈగ్రామం చుట్టుముడుతుందని తెలిసే వారికి పదిరోజుల క్రితమే నిత్యావసర సరుకులు అందించామని వివరణ ఇచ్చారు. వరదలు తగ్గాక మళ్లీ వారి వద్దకు వెళ్లి ఒప్పించి వారిని పునరావాస కేంద్రాలకు తీసుకొస్తామన్నారు.


తాళ్లూరు గ్రామస్థులతో మాట్లాడుతున్న అధికారులు

రేపు చలో విజయవాడ

రాజమహేంద్రవరం సిటీ, జూలై 21: చలో విజయవాడను జయప్రదం చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకుడు కోరుకొండ చిరంజీవి తెలిపారు. ఈనెల 23న విజయవాడలో బీఆర్ అంబేద్కర్ జాతీయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో హోటల్ ఐలాపురంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఎంపీ, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలను సత్కరిస్తున్నామన్నారు. ఈ మేరకు స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద సత్కార పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాళ్ళూరి బాబురాజేంద్రప్రసాద్, మోతా నాగలక్ష్మి, రఫాయేలు, తలారి జార్జ్, అజ్జరపు రమేష్ పాల్గొన్నారు.

గురుపౌర్ణమి వేడుకలు

- సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు
- దైవ దర్శనానికి బారులు దీరిన భక్తులు
- సాయి నామంతో ప్రతిధ్వనించిన బూరుగుపూడి
- పలు చోట్ల అన్నసమారాధనలు

రాజమహేంద్రవరం కల్చరల్, జూలై 21: గురుపూర్ణిమ సందర్భంగా ఆదివారం ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే ఆలయాల వద్ద దైవ దర్శనానికి భక్తులు బారులు తీరారు. పుష్కరాల రేవులోని శ్రీ గోషాడ గోసాయి మఠంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ బొండాడ దుర్గా రాజేంద్రప్రసాద్ సిద్ధాంతి పంచామృతాలు, విభూధి, పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, పూజలు చేశారు. తిలక్‌రోడ్‌లోని సాయిబాబా మందిరం, రామాలయం సెంటర్ సాయిబాబా ఆలయం, దేవిచౌక్ సీతారామాలయం, దత్తసాయి మందిరం, గోదావరి బండ్ ఒడ్డున గల శంకర మఠంలో భక్తులు పూజలు, వ్రతాలు జరిపించారు. గౌతమిఘాట్‌లోని దత్తముక్తి క్షేత్రంలో నాట్యగురువులు పసుమర్తి శ్రీనివాస్‌శర్మ, ఆచంట చంద్రశేఖర్, పి.భారతి, పి.విజయలక్ష్మి, రమాదేవిలను సత్కరించారు. కృష్ణా నగర్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ గురుదేవులు రవిశంకర్ ఆన్‌లైన్ ద్వారా యోగ సాధకుల ద్వారా ప్రత్యేక పూజలు చేయించారు. బెంగళూరు ఆశ్రమం నుంచి వచ్చిన కళాభాస్కర్ యోగసాధన చేయించారు. రామకృష్ణ మఠంలో స్వామి శశికాంతానందజీ మహరాజ్, స్వామి వేదవిద్యానందజీ మహరాజ్, స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్ గురుపూర్ణిమ విశిష్టత వివరించారు. ఏవీ అప్పారావు రోడ్డులోని ధ్యాన కేంద్రంలో గురూజీ పరమహంస యోగానంద పటం వద్ద ప్రత్యేక ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. పలు చోట్ల అన్నసమారాధనలు చేశారు.

అనపర్తి: అనపర్తిలోని సాయిరామ్ మందిర్‌ను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా వారికి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గత ఎన్నికల్లో నల్లమిల్లి గెలుపు కోసం టీడీపీ నాయకుడు చింతా ప్రకాశరెడ్డి మొక్కుకున్న 315 కొబ్బరికాయల మొక్కును ఎమ్మెల్యే దంపతులు


బిక్కవోలు: బలభద్రపురంలో బాబా దర్శనానికి బారులుదీరిన భక్తులు

చెల్లించారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు చింతా ప్రకాశరెడ్డి, పడాల కళ్యాణ్‌రెడ్డి, డీవీఆర్‌ఏ పాపిరెడ్డి, కర్రి సాంబశివరెడ్డి సత్కరించి మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో సిరసపల్లి నాగేశ్వరరావు, తమలంపూడి సుధాకర రెడ్డి, కర్రి శేషారత్నం, మల్లిడి శ్రీనివాసరెడ్డి, బ్రూస్‌లీ, సిద్ధు, గొలుగూరి భాస్కర రెడ్డి, వంగా శివయ్య తాడి గంగిరెడ్డి పాల్గొన్నారు.

ధవళేశ్వరం: స్థానిక సాయిబాబా ఆలయానికి భక్తులు పోటెత్తారు. వందలాదిమంది భక్తులు క్యూలో వెళ్లి విశేషంగా అలంకరించిన బాబాను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

రాజానగరం: మండలంలోని రాజానగరం, తోకాడ, తూర్పుగోనగూడెం, చక్రద్వారబంధం, పల్లకడియం, రాధేయపాలెం గ్రామాల్లో షిర్డీసాయి మందిరా


రాజమహేంద్రవరం రామకృష్ణ మఠంలో పూజలు

ల్లో గురుపౌర్ణమి నిర్వహించారు. బాబాకు నిత్యహారతులతో బాటు అభిషేకాలు, విశేషపూజలు చేశారు.భక్తులు అధికసంఖ్యలో బాబాను దర్శించుకున్నారు.

గోకవరం: గోకవరంలోని కళ్యాణ మండపం వద్ద బాబా ఆలయంలో శ్రీవాసవి ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఆలయార్చకులు బాబాకు ప్రత్యేక అభిషేకాలు జరిపారు. ఆర్యవైశ్య సంఘ మహిళలు సాయి వ్రత పూజలు చేశారు. అలాగే గోపాలపురంలో బాబా ఆలయం వద్ద గ్రామస్థులు గురుపౌర్ణమి నిర్వహించారు.

కడియం: కడియంలో బాబా ఆలయంలో అర్చకుడు వేదాంతం నాని బాబాకు కాకాడహారతి, అభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ పల్లకీసేవ జరిపించారు. స్థానిక గిరజాల కృష్ణప్రసాద్ కళ్యాణ మండపంలో భక్తులు శ్రీసాయిసత్య వ్రతాలు చేశారు. కడియపులంక హరిహర మహాక్షేత్రంలో సాయినాథుని ఆలయంలో, వేమగిరి, మురమండ, వీరవరం గ్రామాల్లో ఉన్న సాయిఆలయాల్లో గురుపౌర్ణమి నిర్వహించారు. ఆలయాల వద్ద అన్నసమారాధన చేశారు.

కోరుకొండ: బూరుగుపూడిలోని షిర్డి సాయిబాబాకు ప్రత్యేక పూజలు, వెన్న, పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణచౌదరి, బీజేపీ ఇన్‌చార్జ్ నీరుకొండ వీరన్నచౌదరి సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గురుదేవులు మామిడిపల్లి రామారావు ఆశీస్సులు అందుకున్నారు. ఉమ్మడి జిల్లా నుంచి సుమారు 10వేల మంది భక్తులు బాబాను దర్శించుకున్నారు. వీరందరికీ ఆలయ కమిటీ చైర్మన్ కంటే నాగేశవరావు, సభ్యులు కొప్పాక వెంకటేశ్వరరావు, బీవీవీ సత్యనారాయన, గూడపాటి వెంకటేశ్వరరావు, గణపతి ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు. కోరుకొండ పెట్రోల్ బంకు సమీపంలోని సాయిబాబా ఆలయం, శివాలయం రోడ్డులో బాబా ఆలయం, గాదరాడ ఓం శివశక్తి పీఠంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. గురుపౌర్ణమి సందర్భంగా కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి కొండ చుట్టూ భక్తులు గిరి ప్రదక్షిణ చేశారు.


కడియంలో గురుపౌర్ణమి పూజలు చేస్తున్న మహిళలు

రాజమహేంద్రవరం రూరల్: మండలంలోని వెంకటనగరం జంక్షన్‌లో వెంకట సాయి మందిరంలో గురుపౌర్ణమి నిర్వహించారు. ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రధానార్చకులు సదా శివకుమార్ కాగడ హారతి, పంచామృతాలతో అభిషేకాలు, అఖండ దీపారాదన, నీరాజన మంత్ర పుష్పం, హారతి, గీతాపారాయణం చేపట్టారు. భజన కార్యక్రమం నిర్వహించారు. తొర్రేడు, కాతేరు గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో బాబాను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్న సమారాధన చేపట్టారు. అలాగే హుకుంపేట, బొమ్మూరు, రాజవోలు, కోలమూరు, శాటిలైట్ సిటీ బిబ్లాక్ గ్రామాల్లో గురుపౌర్ణమి నిర్వహించారు.

దివాన్‌చెరువు: పాలచర్లలోని అభయాంజనేయస్వామి ఆలయంలో కొలువై ఉన్న సాయిబాబాకు 108 లీటర్ల ఆవుపాలు, పంచామృతాలతో అభిషేకం చేశారు. అలాగే సుప్రభాతసేవ, అష్టోత్తరపూజలు హారతి సేవలను నిర్వహించారు. సాయిసచ్చరిత్రను 51 మంది భక్తులు రెండు పర్యాయాలు సామూహికపారాయణం చేశారు. భక్తులకు అన్నసమారాధన చేపట్టారు. అలాగే దివాన్‌చెరువు, శ్రీరాంపురం, పుణ్యక్షేత్రం తదితర గ్రామాల్లో సాయిబాబా ఆలయాలకు భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి సాయిబాబాను దర్శించుకున్నారు. ప్రత్యేకపూజలతో బాటు మేళతాళాలతో బాబాను ఊరేగించారు.

భక్తులతో కిటకిటలాడిన బలభద్రపురం

బిక్కవోలు, జూలై 21: గురుపౌర్ణమి సందర్భంగా ఆంధ్రా షిర్డీగా పేరొందిన బలభద్రపురం సాయి భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం కావడంతో సాయినాథుడి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి బాబా దర్శనానికి భక్తులు బాబా మందిరం నుంచి కెనాల్‌రోడ్ వరకూ క్యూ కట్టారు. ఈ సందర్భంగా బాబాకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, 1008 లీటర్ల ఆవుపాలతో అభిషేకాలు జరిపారు. బాబాను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, పారిశ్రామికవేత్తలు కొవ్వూరి పాపారెడ్డి, కర్రి ముకుందరెడ్డి తదితరులు దర్శించుకున్నారు. బాబా దర్శనానికి వచ్చిన దూరప్రాంత భక్తులు 20 వేల మందికి బాబా ప్రసాదం బిరియానిని అందజేశామని మందిర వ్యవస్థాపక కమిటీ చైర్మన్ సబ్బెళ్ల పురుషోత్తమరెడ్డి తెలిపారు. బిక్కవోలు కోదండరామాలయం వద్ద, వంతెన వద్ద బాబా మందిరాల్లో గురుపౌర్ణమి నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. బాబాకు గ్రామోత్సవం జరిపారు. అలాగే పందలపాక బాబా మందిరంలో పూజలు చేశారు.

నీట మునిగిన బొబ్బిల్లంక- ములకల్లంక రోడ్డు

- మరబోట్ల సహాయంతో రాకపోకలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాడిరైతులు

సీతానగరం, జూలై 21: ప్రస్తుతం వరదల సమయం కావడంతో గోదావరి నది పొంగి పొర్లుతోంది. దీంతో బొబ్బిల్లంక- ములకల్లంక మధ్య మార్గం గోదావరిలో మునిగిపోవడంతో ప్రస్తుతం మరబోట్ల సహాయంతో రాకపోకలు సాగిస్తున్నారు. పాడిరైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని బొబ్బిల్లంక-ములకల్లంక వారధి రెండు గ్రామాల ప్రజలకు నిరాశనే మిగిల్చింది. నాలుగేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం సుమారు రూ.40 కోట్ల అంచనా వ్యయంతో బొబ్బిల్లంక-ములకల్లంకకు గోదావరిపై వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికీ పనులు పూర్తికాలేదు. గత ప్రభుత్వ హయాంలో హడావుడిగా ప్రారంభించిన కొన్ని పనులు ప్రభుత్వ పదవీకాలం పూర్తయినప్పటికీ పూర్తకాలేదు. సీతానగరం-రాజమహేంద్రవరం నాలుగులైన్ల రోడ్డు, ములకల్లంక వారధి చీపురుపల్లిరోడ్డు, మిర్తిపాడు వంతెన ఇలా ఎన్నో పనులు సగంలోనే నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గోదావరికి వరద పెరుగుతుండడంతో బురదకాలువ, కొండ కాలువలు పంటభూములను ముంచెత్తుతున్నాయి. మండల స్థాయి అధికారులు, వైద్య సిబ్బంది నిత్యం పర్యవేక్షిస్తున్నారు. వారధి పూర్తయి వుంటే ఈ బాధలు ఉండేవి కాదని, ప్రజాప్రతినిధులు, అధికారులు, చిన్నచూపు చూడడం వల్లనే పనులు నిలిచిపోయాయిని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.


ములకల్లంక వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

శాకాంబరిగా పార్వతీదేవి

బిక్కవోలు, జూలై 21: బిక్కవోలు ప్రాచీన గోలింగేశ్వరస్వామి ఆలయంలో వున్న పార్వతీదేవి ఆషాడమాసం సందర్భంగా ఆదివారం శాకాంబరి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవార్ని 15 రకాల 400 కిలోల కూరగాయలతో ఆలయ అర్చకులు కొడమంచిలి సత్యనారాయణశర్మ, సన్నిధిరాజు సుబ్రహ్మణ్యశర్మలు అలంకరించారని ఆలయ ఈఓ ఆకెళ్ల భాస్కర్ తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్ని దర్శించుకున్నారు.


గోకవరంలో శాకాంబరి అలంకారలో కన్యకా పరమేశ్వరి

గోకవరం: గోకవరంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలు రకరకాల కూరగాయలు, పండ్లతో అలంకరించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలను అందజేశారు.

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం 19వ డివిజన్‌లోని కన్నమ్మతల్లిని భక్తులు శాకాంబరిగా అలంకరించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి దర్శించుకుని పూజలు చేశారు. అలాగే శాటిలైట్ సిటీలో గ్రామదేవత గురజాల అక్కమ్మతల్లిని గోరంట్ల దర్శించుకున్నారు. జాతర నేపథ్యంలో ప్రత్యేక పూజలు చేశారు.

దివాన్‌చెరువు: రాజానగరం మండలం పాలచర్లలోని సాయిదుర్గాఅభయాంజనేయస్వామి ఆలయంలో కొలువైన దుర్గాదేవిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్థులు దాదాపు 100 కిలోల వివిధ కూరగాయాలతో అందంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

టీడీపీ క్యాడర్‌కు ప్రాధాన్యమివ్వాలి

రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు మార్గాని

కడియం, జూలై 21: వైసీపీ అరాచకాలను తట్టుకుని ఐదేళ్ల పాటు పార్టీ కోసం నిలబడిన టీడీపీ క్యాడర్‌కు తగిన గుర్తింపు ఇవ్వాలని ఆ పార్టీ రాష్ట్రాధ్యక్షుడు పల్లా శ్రీనివాసును రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ కోరారు. గాజువాకలో జరిగిన టీడీపీ విజయోత్సవ సభలో రూరల్ నియోజకవర్గ ఫార్మా కంపెనీ ఉద్యోగులతో కలిసి ఆయన శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిసారు. ఆయనతోపాటు విశాఖపట్టణం ఎంపీ శ్రీభరత్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి నాయకత్వంలో రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గంలో టీడీపీ క్యాడర్ బలంగా ఉందన్నారు. కార్యక్రమంలో రూరల్, కడియం మండలాలకు చెందిన పలువురు ఫార్మా ఉద్యోగులు పాల్గొన్నారు.

గ్రామదేవతలకు వెండి గరగలు బహూకరణ



కడియం, జూలై 21: వేమగిరి గ్రామస్థులు కొలిచే కొండాలమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్లకు అర్చకులు కొత్తూరి సతీష్ బావ హరిహర సోమయాజుల సుబ్రహ్మణ్యం దంపతులు రూ.2,26,000 విలువ చేసే రెండు వెండి గరగలను బహూకరించారు. ఈ సందర్భంగా దాత సుబ్రహ్మణ్యం దంపతులకు అర్చకులు కొత్తూరి సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

పౌరోహిత్యాన్ని కులవృత్తిగా గుర్తించాలి

రాజానగరం, జూలై 21: పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా ప్రభుత్వం గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షుడు జ్యోస్యుల సుబ్రహ్మణ్యం కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ నినాదంతోనే సమాఖ్య జిల్లా విభాగం సమావేశం రాజమహేంద్రవరంలో నిర్వహించామన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పునరుద్ధరించాలని కోరారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణ సంఘాల కార్పొరేషన్ ద్వారా అనేక సంక్షేమ పథకాలు అందుకున్నారన్నారు. ఈ నెల 31న విశాఖపట్నంలో జరిగే పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ప్రమాణ స్వీకారానికి పురోహితులంతా హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సమాఖ్య నాయకులు బీహెచ్ శ్రీకాంత్‌శర్మ, ఎం.కౌండిన్య తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం: ఏవో

సీతానగరం, జూలై 21: వర్షాలకు నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని మండల వ్యవసాయాధికారి సూర్యరమేష్ తెలిపారు. 'ప్రభుత్వ నష్టపరిహారం ఇవ్వకుంటే పురుగుల మందు తాగుతా' అన్న శీర్షిన ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి వ్యవసాయాధికారి స్పందించారు. చినకొండేపూడికి చెందిన కౌలు రైతు దుర్గారాల శ్రీనివాస్ 15 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నారని, అతడిని ఆదివారం గ్రామ వ్యవసాయ సహాయకులు కలసి మాట్లాడారన్నారు. మునిగిన పంట భూముల్లో నీరు పోయిన వెంటనే ప్రభుత్వ ఆదేశానుసారం పంట నష్టం రాసి న్యాయం చేస్తామని చెప్పారన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం

బిక్కవోలు, జూలై 21: కొంకుదురులో రజక సంఘం ఆధ్వర్యంలో మంచి నీటి చెరువు వద్ద నిర్మించే శ్రీఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన కొవ్వూరి వెంకటరెడ్డి, స్వాతిమణి దంపతులు రూ.50 వేలు విరాళం ప్రకటించారు. ఈ మొత్తాన్ని వారు ఆదివారం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా రజక సంఘ సభ్యులకు అందజేశారు. అనంతరం కృష్ణారెడ్డి దంపతులను రజక సంఘం ఘనంగా సత్కరించారు.

వెలమల సంక్షేమానికి కృషి చేస్తాం

ఎమ్మెల్యేలు నల్లమిల్లి, వేగుళ్ల


ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వేగుళ్ల జోగేశ్వరరావులను సత్కరిస్తున్న దృశ్యం

బిక్కవోలు, జూలై 21: వెలమల సంక్షేమానికి, అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని అనపర్తి, మండపేట ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వేగుళ్ల జోగేశ్వరరావు తెలిపారు. బలభద్రపురం వెలమ కమ్యూనిటీ హాలులో ఆదివారం అనపర్తి, మండపేట బ్రహ్మనాయుడు వెలమ సంక్షేమ సంఘ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వారిద్దరూ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. సంఘ అధ్యక్షుడిగా కర్రి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా నౌడు వెంకటరమణ, గేదెల వీరబాబు, కార్యదర్శిగా కొల్లి శ్రీనివాసరావు, కోశాధికారిగా సబ్బారపు సూర్యనారాయణ, సహ కార్యదర్శులుగా సప్పా శ్రీనివాస్, భోజంకి శివరామకృష్ణ, గౌరవ సలహాదారుగా రావాడ నాగు, గనేడి రామారావు, యూత్ అధ్యక్షుడిగా సలుమూరి అయ్యప్ప, కార్యదర్శిగా బొడ్డు లోవరాజు, వాణిజ్య విభాగ అధ్యక్షుడిగా రెడ్డి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు నల్లమిల్లి, వేగుళ్లను నూతన కార్యవర్గం సత్కరించింది. కార్యక్రమంలో 93 బీసీ కులాల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కరగణేష్‌బాబు, రెండు నియోజకవర్గాల వెలమ సంఘ నేతలు పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకాష్

విప్లవ రైతు, కూలీ ఉద్యమాలు నిర్మించాలి: టాన్యా

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 21 : రాజమహేంద్రవరంలో జరుగుతున్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడిగా టి.ప్రకాష్ ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యు.గనిరాజు, ఉపాధ్యక్షులుగా ఉదలయ్య, సత్తెన్న, ఎండీపీ పోలమ్మ, కూర్మారావు, కోశాధికారిగా వి.చిట్టిబాబు ఎన్నికయ్యారు. జాతీయ అధ్యక్షురాలు పి.టాన్యా, జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ ఘాయల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విప్లవ రైతు, కూలీ ఉద్యమాలను ప్రతిఘటనా పోరాటాలను నిర్మించాలని నూతన కార్యవర్గాన్ని దిశా నిర్దేశం చేశారు. 1982 భూసంరక్షణ చట్టం అమలు చేయాలని, ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా మొత్తం 22 తీర్మానాలను ఆమోదించారు.

బాబు ఆరోగ్యానికి సహకరిస్తాం

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ, జూలై 21: అనారోగ్యంతో బాధపడుతున్న కుషల్(2) ఆరోగ్యం మెరుగుపడేవరకు సహకారం అందిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. 46వ డివిజన్‌కు చెందిన దాసిపల్లి శ్రీను రమ్యదంపతుల కుమారుడు కుషల్ హైడ్రోసెఫాలసీస్ వ్యాధితో బాధపడుతున్నాడు. ఒక్కొక్కటి రూ.17 వేలు విలువ చేసే ఇంజక్షన్లు 10 చేయాలని వైద్యులు తెలిపారు. ఈ మేరకు జైన్ సేవాసమితి నిర్వాహకుడు విక్రమ్ జైన్ తన వంతు మొదటి డోస్ ఇంక్షన్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా బాలుడి తల్లిదండ్రులకు అందించారు. బాలుడు ఆరోగ్యం బాగుపడే వరకు సహాయపడతామని,దాతలు కూడా ముందుకు రావాలని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.

జనసైనికుడి కుటుంబానికి బీమా చెక్కు



రాజమహేంద్రవరం సిటీ/గోకవరం, జూలై 21: రోడ్డు ప్రమాదంలో మరణించిన జన సైనికుల కుటుంబాలకు బీమా చెక్కును జనసేన జాతీయ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ఆదివారం అందించారు. రాజమహేంద్రవరానికి చెంది కిలారి గంగాధర్, గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన గోక ఏసురాజు రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందారు. వీరిద్దరూ జనసేన క్రియాశీల సభ్యత్వం పొంది ఉండడంతో వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున బీమా చెక్కులను మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నాగబాబు అందించారు. కార్యక్రమంలో జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్, నల్లల వెంకన్నబాబు, నల్లల సంతోష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలను కాపాడుకుందాం

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీలో నాయకులు


రాజమహేంద్రవరం అర్బన్, జూలై 21: ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఏ.అశోక్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా ప్లీనరీ సమావేశాలు ఆదివారం నిర్వహించారు. దేశంలోని విద్యావ్యవస్థలను నాశనం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఉన్నాయన్నారు. పలు తీర్మానాలు ఆమోదించారు. జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకం కొనసాగించాలని, అధ్యాపక పోస్టులను భర్తీ చేసి పాఠ్యపుస్తకాలను అందజేయాలని, హాస్టల్ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలని, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో అన్ని గ్రూపులకు రెండు పూటలా క్లాసులు నిర్వహించే విధంగా సౌకర్యాలు కల్పించాలని, మహిళలపై అత్యాచారాలు అరికట్టాలని తదితర తీర్మానాలు ఆమోదించారు. నూతన జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా వై.భాస్కర్, ఎస్.రాజాలను నియమించారు. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకుడు రాంబాబు పాల్గొన్నారు.

అండర్ -11 చదరంగం పోటీలు

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 21: రాజమహేంద్రవరంలోని జస్పర్ స్కూల్‌లో ఆదివారం అండర్-11 బాల బాలికల చదరంగం పోటీలు నిర్వహించారు. బాలుర విభాగంలో రియాన్ రోహల్, బాలికల విభాగంలో అల్లు నేహశ్రీ ప్రథమస్థానాల్లో నిలిచారు. కొత్తగా ఏర్పడిన తూర్పుగోదావరి జిల్లా చదరంగం సంఘం ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయని జిల్లా కార్యదర్శి కుమార్ విత్తనాల తెలిపారు. పోటీల్లో గెలిచిన క్రీడాకారులు ఈనెల 27, 28 తేదీల్లో భీమవరంలో జరిగే అండర్ -11 రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

అధ్యాపకుడికి సన్మానం

గోకవరం, జూలై 21: మండలంలోని రంపయర్రంపాలేనికి చెందిన అధ్యాపకుడు చిక్కం దొరబాబును గ్రామంలోని ఉద్యోగుల సంఘం సభ్యులు ఆదివారం సన్మానించారు. దొరబాబు ప్రస్తుతంరాజమహేంద్రవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల ఆయనకు సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదోన్నతి లభించడంతో ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పెదిరెడ్ల రాజు, కోరాటి అప్పన్నబాబు, తిరుపతి రాము, పెరవలి బాబూరావు, కాకర విష్ణు, పాటి రాజా, చిక్కం సతీష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
సోమవారం 22 జూలై 2024 | 5

బ్యారేజీ వద్ద చిక్కుకున్న డ్రెడ్జింగ్ పడవ

- గాయత్రీ ర్యాంపు నుంచి కొట్టుకొచ్చిన పడవ
- బయటకు లాగేందుకు ప్రయత్నించి విఫలం
- నేడు తొలగించేందుకు ఏర్పాట్లు

8


శనివారం ఇలా..


గోదారి ఉరుకులు.. పరుగులు : కొవ్వూరు గోష్పాదక్షేత్రం వద్ద ఆదివారం గోదావరి ఉధృతి


ధవళేశ్వరం బ్యారేజీ మొదటి గేటు వద్ద చిక్కుకుని నీటిలో మునిగి ఉన్న పడవ

ఉగ్ర గోదారి

తగ్గిన వాన.. పోటెత్తిన గోదావరి


గోష్పాదక్షేత్రంలో కలెక్టర్ ప్రశాంతి పరిశీలన

- ఉరుకులు.. పరుగుల ప్రవాహం
- మొదటి హెచ్చరిక దిశగా వరద
- 8.18 లక్షల క్యూసెక్కులు విడుదల
- ఎగువ నుంచి భారీగా నీరు
- అంతకంతకూ పెరుగుతున్న ఉధృతి
- మరో పక్క పొంగుతున్న ఎర్రకాల్వ
- నిడదవోలు,నల్లజర్ల మండలాల్లో నష్టం
- 16,789 హెక్టార్లలో పంటలు మునక
- గోదావరి ఘాట్లు మూసివేత

రాజమహేంద్రవరం, జూలై 21 (ఆంధ్రజ్యోతి)/ కొవ్వూరు : వానలు తగ్గాయని ఊపిరిపీల్చుకుంటే.. గోదావరి తీరప్రాంత ప్రజలను వరద భయపెడుతోంది... నిన్నటి వరకూ వానలు ఎప్పుడు తగ్గుతాయోనని ఎదురు చూసిన ప్రజానీకం.. ఇప్పుడు వరదెప్పుడు తగ్గుతుందోనని చూస్తున్నారు.ఈ ఏడాదిలో తొలిసారి గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎగువ ప్రాంతాల నుంచి దిగువకు విపరీతంగా వరద నీరు వచ్చిపడుతుండడంతో అఖండ గోదావరి పరవళ్లు తొక్కుతూ ప్రమాదకరంగా ప్రవహిస్తుంది.ఉపనదులైన ప్రాణహిత, ఇంద్రావతి, సీలేరు, శబరి నదులు పొంగి బారీగా వరదనీరు గోదావరిలో వచ్చి చేరడంతో క్రమక్రమంగా వరద పెరుగుతుంది. ఎప్పటికప్పుడు ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని పూర్తిగా సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటిమట్టం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే దిశగా వరదనీరు పెరుగుతోంది. తెల్లా రేసరికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ కావొచ్చని ఇరిగేషన్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదివారం సాయంత్రం 6 గంటలకు బ్యారేజీ నీటిమట్టం 10.10 అడు గులకు చేరింది. పాండ్ లెవల్ 13.75 మీటర్లుగా ఉండి ఉధృతంగా ప్రవహిస్తోంది. బ్యారేజి నుంచి రాత్రి 9 గం టలకు 8,18,853 క్యూసెక్కుల ప్రవాహం సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.ప్రవాహం 10 లక్షల క్యూసెక్కులు దాటినా, బ్యారేజి నీటిమట్టం 11.75 అడుగులకు చేరినా మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. భద్రాచలం వద్ద ఆదివారం రాత్రి 7.20 గంటలకు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రస్తుతం అక్కడ 43 అడుగుల నీటిమట్టం దాటేసింది. అర్ధరాత్రి ఒంటి గంటకు 46.61 అడుగుల వరకూ చేర వచ్చని హైదరా బాద్‌లోని లోయర్ గోదావరి డివిజన్ సీడ బ్యూసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఓ బులిటెన్ జారీ విడుదల చేశారు. ఈ నేపథ్యంలో గోదావరి తీర ప్రాంత ప్రజలు భయాందోళన చెందుతున్నారు. దిగువన పెరుగుతున్న వరదతో బిక్కుబిక్కుమంటున్నారు. ఇసుక ర్యాంపులకు ఎక్కడికక్కడ గట్లను తవ్వేయడంతో ఏటిగట్లు బలహీనపడ్డాయని భారీగా పెరుగుతున్న వరదతో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయపడుతున్నారు. కొవ్వూరు గోష్పాదక్షేత్రం, రాజమహేంద్రవరం పుష్కర ఘాట్, కోటిలింగాల ఘాట్, గౌతమి ఘాట్లలోని ప్రధాన స్నానఘట్టాలు పూర్తిగా నీట మునిగాయి. గోష్పాదక్షేత్రం ప్రధాన స్నానఘట్టంలో ఉన్న శివలింగం, నంది విగ్రహాలను ముంచెత్తుతూ వరద ప్రవహిస్తుంది. ఉప్పొంగి ప్రవహిస్తున్న వరద గోదావరిని చూడడానికి ప్రజలు అధిక సంఖ్యలో చేరుకుంటున్నారు. సాధారణంగా రెండో ప్రమాద హెచ్చరిక వరకూ జిల్లాలో పెద్ద ఇబ్బంది ఉండదు.లంకలు మునిగిపోతాయి. అక్కడి జనాన్ని తరలించవలసి ఉంది. గోదావరి ఉధృతంగా ప్రవ హిస్తుండడంతో ఘాట్లలోకి ఎవరినీ స్నానాలకు వెళ్లకుండా నియంత్రణ చర్యలు చేపట్టారు.రాజమహేంద్రవరం,కొవ్వూరు డివిజన్లలోని ఘాట్లలో సోమవారం నుంచి సచివాలయ, ఇతర ఉద్యోగులను మూడు షిఫ్టులుగా 24 గంటలూ ఉండేటట్టు డ్యూటీలు వేశారు. నాలుగురోజుల నుంచి కురిసిన వాన, కాలు వలు పొంగడం వల్ల మొత్తం 16,789.78 హెక్టార్లలో వరినాట్లు మునిగిపోయాయి. 18 మండలాల పరిధిలోని 225 గ్రామాలకు చెందిన 19166 మంది రైతులకు నష్టం వాటిల్లింది.మరో 59.7 హెక్టార్లలో నారుమళ్లు మునిగిపోయాయి. ఎర్రకాలువ ముంపునకు గురైన నల్లజర్ల, నిడదవోలు మండలాల ఇద్దరు ప్రత్యేకాధికారులను నియమించినట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. శెట్టిపేట గ్రామంలో 500 మందికి పునరావాసం కల్పించినట్టు చెప్పారు. వాన రోజు తగ్గినా చేలు ముంపు నుంచి తేరుకోలేదు. కొన్ని గ్రామాల్లో ఇంకా నీట మునిగే ఉన్నాయి. ఏపీ టూరిజం మంత్రి కందుల దుర్గేష్ న్యూఢిల్లీ నుంచి అధి కారులతో జిల్లాలో పరిస్థితిని సమీక్షించారు.

కరుణించిన వరుణదేవుడు..

రాజమహేంద్రవరం సిటీ, జూలై 21 : జిల్లాలో వర్షం పూర్తిగా తగ్గుముఖం పట్టింది.జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 23.6 మి.మీల వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా 18 మండలాలు ఉండగా 9 మండలాల్లో వర్షం కురువలేదు. అత్యధికంగా గోకవరంలో 5.8 మి.మీ వర్షపాతం.. అత్యల్పంగా సీతానగరం, బిక్కవోలులలో 0.8 మి.మీ వర్షం కురిసింది. కోరుకొండలో 3.8 మి.మీ, రాజమహేంద్రవరం రూరల్‌లో 1.0 మి.మీ, రాజానగరంలో 4.6 మి.మీ, తాళ్ళపూడిలో 1.0 మి.మీ, రంగంపేటలో 3.2 మి.మీ, చాగల్లులో 1.2 మి.మీ, అనపర్తిలో 1.4 మి.మీ వర్షపాతం నమోదైంది.రాజమహేంద్రవరంలో ఆదివారం సాయంత్రం చిరుజల్లులు పడ్డాయి.జిల్లాలో సగటున 1.2 శాతం వర్షపాతం నమోదైంది.

నదిలో ఎవరినీ దిగనివ్వొద్దు

కొవ్వూరు గోష్పాదక్షేత్రం పరిశీలించిన కలెక్టర్ ప్రశాంతి

కొవ్వూరు, జూలై 21 : గోదావరి వరద ఉధృతి అధికంగా ఉన్నందున స్నానఘట్టాల వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో వరద ఉధృతిని ఆదివారం కలెక్టర్ పరిశీలించారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని నదీ స్నానాలు చేస్తున్న భక్తులను చూసి స్నానఘట్టాల వద్ద భద్రత చర్యలు చేపట్టాలన్నారు. స్నానాలకు ఎవరూ నదిలో దిగకుండా మునిసిపల్ కమిషనర్, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గోదావరి వరద ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ శ్రీవాత్సవకు సూచించారు. ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకుని గోదావరి నదీ ప్రవాహ తీవ్రతకు అనుగుణంగా మండల స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆమె వెంట కొవ్వూరు తహశీల్దార్ కె.మస్తాన్, మునిసిపల్ కమిషనర్ కె.డానియెల్ జోసఫ్, మేనేజర్ జి.రాధాకృష్ణ ఉన్నారు.


జంబుపట్నం వద్ద ఆర్అండ్‌బీ రోడ్డుపై ప్రవహిస్తున్న వరదనీరు

ముంచుతున్న బురదకాల్వ

కోరుకొండ, జూలై 21 : వాన తగ్గినా ముంపు వీడలేదు. చేలు ఇంకా చెరువులుగానే ఉన్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి కాలువలకు వస్తున్న వరద నీటి కారణంగా చేలల్లో నీరు లాగడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో వాగులు వంకలు పొంగి బురద కాలువ, అనుబంధకాలువలు ఉప్పొంగుతున్నాయి.దీంతో కోరుకొండ మండలంలోని నరసాపురం, జంబుపట్నం,బూరుగుపూడి, శ్రీరంగపట్న ం, మునగాల,కాపవరం, గుమ్ములూరు, బుచ్చిపేట గ్రామా ల్లో వరి పొలాలు నీట మునిగాయి. పలు ఆర్అండ్‌బీ రహదారులపై వరద నీరు ప్రవహించింది. శ్రీరంగపట్నం బురద కాలువ ఉధృతి ఆదివారమూ తగ్గలేదు. మరో రెండు మూడు రోజులు వరకు బురదకాలువ వరద నీరురావొచ్చని అధికారులు అంచనా వేశారు.

ఆసుపత్రికి వెళ్లాలన్నా కష్టమే!


పడవలో ఆసుపత్రికి తరలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

నిడదవోలు, జూలై 21 : ఎటు చూసినా నీళ్లే.. అడుగు తీసి అడుగేయలేం. ఊరంతా వరదనీటిమయం బయ టకు వచ్చే పరిస్థితి లేదు. ఇదిలా ఉండగా ఒక వ్యక్తి అత్యవసర వైద్య సేవల నిమిత్తం రాజమహేంద్రవరం ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చింది. ఈ మేరకు రెవెన్యూ అధికారులకు సమాచారం అందజేయడంతో తక్షణం స్పందించారు. బోట్‌ను ఏర్పాటు చేసి రోగికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. నిడదవోలు మండలం కంసాలిపాలెం గ్రామానికి చెందిన వెలుగుల వెంకటేశ్ రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. ఎర్రకాలువ వరద కారణంగా ఊరంతా మునిగి పోవడంతో వెళ్లలేని పరిస్థితి. ఈ మేరకు సమాచారం అం దుకున్న రెవెన్యూ అధికారులు మోటారు బోట్‌ను ఏర్పా టు చేసి ఆసుపత్రికి పంపారు. దీంతో బాధిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.


తాళ్ళపాలెం శివారులో వంతెనను తాకుతూ వెళుతున్న ఎర్రకాల్వ

ముంపులోనే తాళ్ళపాలెం


తాళ్ళపాలెంలో నీట మునిగిన పంచాయతీ కార్యాలయం

నిడదవోలు, జూలై 21 : నిడదవోలు మండలం తాళ్ళపాలెం, తిమ్మరాజుపాలెం,కంసాలిపాలెం గ్రామాలు వరద ముంపులోనే ఉన్నాయి. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలంలో ఉన్న నందమూరు అక్విడెక్ట్ వద్ద ఆదివారం సాయంత్రానికి 38.4 అడుగుల ఎత్తునఎర్రకాలువ వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. నందమూరు అక్విడెక్ట్ వద్ద బ్రిడ్జికి సమాంతరంగా ఎర్ర కాలువ వరదనీరు ప్రవహిస్తుంది. దీంతో నిడదవోలు మండలం తాళ్ళపాలెంలో నీరు తగ్గుముఖం పట్టలేదు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీటిలోనే చిక్కుకుని ఉన్నారు. పలువురిని పునరావాస కేంద్రాలకు తరలించారు. ప్రతి ఏడాది ముంపుబారిన పడుతున్నామని.. కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

నేడు ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 21: భారీ వర్షాలు, వరదల కారణంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించాల్సిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు చేస్తున్నామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా, డివిజన్, కార్పొరేషన్, మునిసిపాలిటీ, మండలం, గ్రామ స్థాయిలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక రద్దు చేశామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి పునరావాస కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆదేశించారు.


పెరవలి మండలం తీపర్రు వద్ద అధ్వానంగా తయారైన ఏటిగట్లు

గట్టు తెగితే.. గోదారే!

అధ్వానంగా తయారైన ఏటిగట్లు

పెరవలి, జూలై 21 : ఒక వైపు గోదావరి ఉరుకులు.. పరుగులు పెడుతుంటే మరో వైపు గోదావరి పరీవాహక ప్రాంత ప్రజల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.ఎందుకంటే ఏటిగట్లు అంతంతమాత్రంగానే ఉన్నాయి. గత ఐదేళ్లుగా వాటిని పట్టించుకున్న నాథులే లేరు. గోదావరి పరీవాహక ప్రాంతంలో ఇష్టం వచ్చినట్టు ర్యాంపులు వేసుకోవడం తప్ప ఏ నాడూ గట్టు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో ఏ వైపు నుంచి ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజానీకం భయపడుతున్నారు. వైసీపీ ప్రభుత్వం ఏటిగట్లను పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో విజ్జేశ్వరం నుంచి సిద్ధాంతం వరకు అధ్వానంగా తయారయ్యాయి.గత ఐదేళ్లలో అక్రమ మట్టి,ఇసుక రవాణాకు లారీలు, ట్రాక్టర్లు గట్లపై విచ్చలవిడిగా తిరిగాయి. ఈ నేపథ్యంలో ఎక్కడికక్కడ గట్లు ధ్వంసం అయ్యాయ. రాళ్ళు లేచి పెద్ద గోతులు పడి వర్షపునీటితో చెరువుల్లా మారాయి. ప్రస్తుతం భారీ వర్షాలు కురవడంతో ఏటిగట్టుపై అక్కడక్కడ అండలు జారి పడుతున్నాయి. గతంలో వర్షాకాలం వచ్చే సమయానికి ఏటిగట్లు పటిష్ట పరిచే కార్యక్రమం నిర్వహించేవారు. గత ఐదేళ్లలో ఆ పని ఎప్పుడూ జరగలేదు. ప్రస్తుతం వరద పెరిగి ఏటిగట్లను తాకితే తట్టుకుంటుందా లేదా అనే అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి. ఈ మేరకు అధికార యంత్రాంగం స్పందించి ఏటిగట్లు పటిష్టకు అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉంది.

అర్బన్ బ్యాంక్ కూటమి కైవశం

- కూటమి అభ్యర్థుల విజయదుందుభి
- 12 స్థానాల్లోనూ వారిదే పైచేయి
- ఒక్కస్థానం గెలవలేకపోయిన వైసీపీ
- కూటమికి 70 శాతానికి పైగా ఓట్లు
- వైసీపీ అభ్యర్థులకు 20 శాతమే ఓట్లు
- బ్యాలెట్ పత్రాలతో సాగిన ఎన్నిక
- నేడు చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక




విజయోత్సవ ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసు చిత్రంలో చల్లా శంకర్రావు, అనుశ్రీ సత్యనారాయణ

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)
ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలక వర్గ ఎన్నికల్లోనూ తెలుగుదేశం- జనసేన-బీజేపీ కూటమి(ఎన్‌డీఏ) ఘన విజయం సాధించింది. కూటమి మద్దతుతో బరిలోకి దిగిన బ్యాంక్ మాజీ చైర్మన్ చల్లాశంకర రావు ప్యానల్ మొత్తం 12 డైరెక్టరు పదవులను కైవశం చేసుకుంది. 70 శాతానికిపైగా ఓట్లు కూటమికి రాగా సుమారు 20 శాతం మాత్రమే వైసీపీ తరపున పోటీ పెట్టించిన నందెపు శ్రీనివాస్ ప్యానల్‌కు వచ్చాయి. చాలా ఓట్లు చెల్లకుండా పోయాయి. మొత్తం 74,585 ఓట్లలో కేవలం 18,585 ఓట్లు పోలైన సంగతి తెలిసిందే. అందులో కూటమి అభ్యర్థులకే ఎక్కువ ఓట్లు రావడంతో వారిని విజేతలుగా ఎన్నికల అధికారి వి.కృష్ణకాంత్ ప్రకటించారు. కూటమి చైర్మన్ అభ్యర్థి చల్లా శంకరరావుకు 10,005 ఓట్లు వచ్చాయి. ఆయనే మొదటి ర్యాంక్‌లో నిలబడ్డారు. కూటమి సభ్యుడైన జన సేనకు చెందిన కప్పల సూర్యప్రకాశరావు 9838 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచారు.కూటమి సభ్యులు పడాల శ్రీనివాసరావుకు 9,393 ఓట్లు,పిల్లి శ్యామ్ కుమార్‌కు 9,309 ఓట్లు, యర్రమోతు ధర్మరాజుకు 9,065 ఓట్లు, బుడ్డిగ రవికొండలరావుకు 8,886 ఓట్లు, యాళ్ల వెంకట్రావుకు 8,795 ఓట్లు, పోలాకి పరమేశ్వరరావుకు 8,730 ఓట్లు, ముగిది శ్రీనివాసరావుకు 8,703 ఓట్లు, బీజెపి నుంచి కూటమి సభ్యుడిగా ఉన్న యెనుమల రంగారావు(రంగబాబు)కు 8,568 ఓట్లు వచ్చాయి. మొత్తం 31 మంది పోటీ పడిన సంగతి తెలిసిందే. మూడో నియోజకవర్గం కూటమి అభ్యర్థి దివాన్‌చెరువుకు చెందిన నీలపాల సూర్యసత్యనారాయణ 1314 ఓట్లతో విజయం సాధించారు. ఇక్కడ ముగ్గురు పోటీ చేసినా కూటమి సభ్యుడికే ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఇక రెండో నియోజకవర్గంలో ఒకే నామినేషన్ రావడంతో కాకినాడకు చెందిన కూటమి అభ్యర్థి సింగంపల్లి వెంకట రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు.రాజమహేంద్రరం ఎస్‌కేవీటీలో ఆదివారం ఉదయం 8 గం టల నుంచి రాత్రి వరకు కౌంటింగ్ సాగింది.ఒక్కో అభ్యర్థికి పదేసి ఓట్లు ఉండడంతో బ్యాలెట్ పత్రాలు లెక్కించడానికి చాలా సమయం పట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు జరిగింది. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా ఎన్నికల అధికారులు కౌం టింగ్ ఏర్పాట్లును పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చి తీర్పును అంగీకరించకుండా ఈవీఎంలో మోసం జరిగిందని వైసీపీ ప్రచారం చేసిన సంగతి తెలిసిందే. కానీ బ్యాలెట్ పత్రాలతో జరిగిన ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కూడా ఎన్‌డీఏ కూటమే ఘన విజయం సాధించడం గమనార్హం. వైసీపీ పట్ల జనం విరక్తితో ఉన్నారనే విషయాన్ని ముందే గుర్తించిన వైసీపీ నేతలు జగన్‌బొమ్మ, తమ నేతల బొమ్మలు లేకుండా ప్రచారం చేసినా ప్రయోజనం లేకపోయింది. అంతేకాదు తమ ప్యానల్ సభ్యుల ఓట్ల నంబర్ స్లిప్‌ల మీద చల్లాశంకరావు ప్యానెల్ అని ముద్రించి ఓటర్లను అయోయమానికి గురిచేసి లబ్ధి పొందాలని వైసీపీ చేసిన ప్రయత్నం కూడా ఫలించలేదు. కూటమికి చెందిన చల్లా శంకరరావు సోమవారం మరోసారి చైర్మన్‌గా ఎన్నికకానున్నారు.ఈ మేరకు బ్యాంక్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఉదయం 9 గంటల నుంచి ఎన్నిక జరుగుంది.ఇక్కడ వైస్ చైర్మన్‌ను ఎన్నుకుంటారు.

అవినీతిసొమ్ము కక్కిస్తాం : వాసు

రాజమహేంద్రవరం సిటీ, జూలై 21 : ది ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కూటమి ప్యానల్‌నే ప్రజలు ఆశీర్వదించారని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల్లో చల్లా శంకర్రావు ప్యానల్ విజయం సాధించడం పట్ల ఎస్‌కేవీటీ స్కూలు ఉన్న నందంగనిరాజు సెంటర్, జాంపేట, ఆజాద్ చౌక్, దేవి చౌక్ మీదుగా ఆర్యాపురం బ్యాంక్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆర్యాపురం బ్యాంక్‌ను గత ఐదేళ్లుగా మాజీ ఎంపీ భరత్ రామ్ అవినీతిమయం చేశాడన్నారు. బ్యాంక్‌ను గాడిలో పెట్టాలని సంకల్పించామన్నారు. కూటమి అభ్యర్థులు ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచారన్నారు. కోఆపరేటివ్ బ్యాంక్‌లో జరిగిన అవినీతి సొమ్మును కక్కిస్తామన్నారు. ర్యాలీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, నూతన చైర్మన్ చల్లా శంకర్రావు, జనసేన నగర ఇన్‌చార్జి అనుశ్రీ సత్యనారాయణ,నగర అధ్యక్షుడు వై.శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు , డైరెక్టర్ల పోలాకి పరమేసు, యెనుముల రంగబాబు, పడాల శ్రీనివాస్, శ్రీనివాస్ (పెదకాపు), బుడ్డిగ రవి కొండలరావు,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, మరుకుర్తి రవియాదవ్, మొకమాటి సత్యనారాయణ, కొయ్యల రమణ, యాళ్ళ ప్రదీప్, చాపల చిన్నరాజు, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


విజేతలు వీరే : ఆర్యాపురం అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో విజయం సాధించిన చల్లా శంకర్రావు ప్యానెల్ అభ్యర్థులు

నేడు కొవ్వూరు డివిజన్ పరిధిలో
పాఠశాలలకు సెలవు

కొవ్వూరు, జూలై 21 : వరదల కారణంగా సోమవారం కొవ్వూరు డివిజన్ పరిధిలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు సెలవు ప్రకటించినట్టు డిఈవో కె. వాసుదేవరావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గోదావరి, ఎర్రకాల్వల వరద కారణంగా కొవ్వూరు డివిజన్ పరిధిలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారు.ఈ మేరకు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు అందించారు. విద్యార్థులకు మాత్రమే సెలవు ఉంటుందని.. ఉపాధ్యాయులు యథావిధిగా పాఠశాలలకు హాజరుకావాలన్నారు. రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని పాఠశాలలకు సెలవు వర్తించదని అన్నారు. యథావిధిగా పాఠశాలలు పనిచేస్తాయని డీఈవో వాసుదేవరావు తెలిపారు.

అనుమానం..పెనుభూతమై
వివాహిత హత్య

- మిషన్ కత్తెరతో హత్య చేసిన భర్త
- శెట్టిపేటలో ఘటన
- అనాథలైన ముగ్గురు ఆడపిల్లలు

8

కేంద్ర పర్యాటక శాఖ మంత్రితో దుర్గేష్ భేటీ

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధిపై చర్చ



కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మంత్రి దుర్గేష్

నిడదవోలు, జూలై 21: రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా పలు ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై కేంద్ర పర్యాటక శాఖామంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను కలిసినట్టు రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ ఆదివారం పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధిపై చర్చించినట్టు చెప్పారు. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి పలు ప్రాజెక్ట్‌లు చేపట్టేందుకు అనువైన ప్రదేశాలున్నాయని తద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని దుర్గేష్ అన్నారు. ఇదిలా ఉండగా ఢిల్లీ నుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో కాల్ కాన్ఫరెన్స్ నిర్వహించి నిడదవోలు, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో అధిక వర్షాలు వరదలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. క్షేత్ర స్థాయి నుంచి జిల్లా యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ పునరావాస కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

శాకంబరిగా బాలాత్రిపుర సుందరి



కొవ్వూరు, జూలై 21: ఆషాఢ మాసం పౌర్ణమి సందర్భంగా బాలాత్రిపుర సుందరి అమ్మవారిని శాకాంబరిగా అలంకరించారు. కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత సుందరేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం బాలాత్రిపుర సుందరీ దేవిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. ఆలయ అర్చకులు మహిళలతో సామూహిక కుంకుమ పూజలు చేయించారు. వ్యాసపూర్ణిమ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకుని పూజలు, అభిషేకాలు చేశారు.

కొవ్వూరులో రైళ్ల హాల్ట్‌ను పునరుద్ధరించాలి

కొవ్వూరు, జూలై 21: కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో 2019 నాటి రైళ్ల హాల్ట్‌లను పునరుద్ధరించాలని రైల్వే పరిరక్షణ సమితి సభ్యులు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం ఆదివారం అందజేశారు. 2023 సెప్టెంబరు నుంచి రైళ్ల హాల్ట్ కోసం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వే డీఆర్ఎంను కలిసి రైళ్ల హాల్ట్‌కు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పరిరక్షణ సమితి సభ్యులు వెంకటరమణ, గారపాటి మోహనరావు, హజీబు జగన్నాథరావు, శేఖర్, శ్యాం, రామారావు, టీడీఎల్ ప్రసాద్, వల్లూరి రవి పాల్గొన్నారు.

జనసైనికుడి కుటుంబానికి బీమా చెక్కు



శివప్రసాద్ భార్యకు బీమా చెక్కును అందజేస్తున్న నాగబాబు

కొవ్వూరు, జూలై 21: కొవ్వూరుకు చెందిన తోట శివప్రసాద్ ఇటీవల ప్రమాదవశాత్తూ మృతిచెందాడు. శివప్రసాద్ జనసేన క్రియాశీలక సభ్యుడు కావడంతో ఆయన భార్య కనకదుర్గాదేవికి రూ.5 లక్షల బీమా చెక్కును జనసేన నాయకుడు కొణిదల నాగబాబు అందజేశారు. కార్యక్రమంలో జనసేన పట్టణాధ్యక్షుడు దేగల రాము తదితరులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మకు ప్రత్యేక పూజలు

తాళ్లపూడి, జూలై 21: మండలంలోని ప్రక్కిలంక గ్రామదేవత మావుళ్లమ్మకు ఆషాఢ పౌర్ణమి సందర్భంగా గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి జలాభిషేకం, దూప దీప నైవేద్యాలు సమర్పించారు. డప్పు వాయిద్యాలతో వెళ్లి గోదావరి నుంచి నదీ జలాలను పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి అభిషేకాలు చేశారు. అనంతరం చీరలు, పువ్వులతో అలంకరించి నైవేద్యాలు సమర్పించారు. రాత్రి ఆలయంలో హారతి, భజన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ముళ్ల మల్లిబాబు, ఖండవల్లి రామచంద్రం, వెంపా కృష్ణ, పట్నాల సతీష్, రేఖపల్లి సత్యనారాయణ, పట్నాల సూరిబాబు, సింహాద్రి చంద్రరావు, వీరవల్లి శివకృష్ణ పాల్గొన్నారు.

వైసీపీ బాధితులకు ప్రభుత్వం అండ

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి జవహర్



నరసాపురం ఎంపీడీవో వెంకటరమణ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జవహర్

కొవ్వూరు, జూలై 21: నరసాపురం ఎంపీడీవో వెంకటరమణ కుటుంబ సభ్యులను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ పరామర్శించారు. వైసీపీ నాయకుల ఇసుక దోపిడీ, భూ దాహం, బెదిరింపులకు గురై ఇంటి నుంచి వెళ్లి బందరు కాల్వ వద్ద అదృశ్యమైన ఎంపీడీవో వెంకటరమణ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కలిగించారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకుల బెదిరింపులకు గురైన బాధితులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వెంకటరమణ అదృశ్యానికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలగొట్టిన దుండగులు

కొవ్వూరు, జూలై 21: మండలంలోని చిడిపి గ్రామంలో ఆర్ఎస్ నెంబరు 63/1 వ్యవసాయ భూమిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను దుండగులు పగలగొట్టి దానిలోని సామగ్రిని దొంగిలించుకు పోయినట్టు గ్రామస్థుడు పామెర్ల నగేష్ విద్యుత్ శాఖాధికారులు, పోలీసులకు శనివారం ఫిర్యాదుచేశారు. పగలగొట్టిన ట్రాన్స్‌ఫార్మర్‌ను స్థానంలో కొత్తది ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. నిందితులపై చర్యలు తీసుకోవాలన్నారు.

కోట సత్తెమ్మకు ఆషాఢమాసం బోనాలు

నిడదవోలు, జూలై 21: మండలం తిమ్మరాజుపాలెంలో కోటసత్తెమ్మ తల్లికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఆషాఢమాసం కావడంతో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన 62 మంది మహిళా భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు.

30న వాహనాలు వేలం

దేవరపల్లి, జూలై 21: దేవరపల్లి ఎంపీపీ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్రవాహనాల బహిరంగ వేలం ఈ నెల 30న నిర్వహించనున్నట్టు ఎస్ఈబీ సీఐ కేవీ.స్వామి తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ఆధార్‌కార్డు, రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాలని, పాడుకున్న వెంటనే వేలం సొమ్ముతో పాటు జీఎస్టీ కలిపి చెల్లించాలని తెలిపారు.

రైలు పట్టాలు దాటుతూ వ్యక్తి మృతి

నిడదవోలు, జూలై 21: నిడదవోలు రైల్వేస్టేషన్‌లో రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. ఆదివారం సాయంకాలం రాజమహేంద్రవరం నుంచి విజయవాడకు వైపు ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ వెళుతున్న సమయంలో సుమారు 35 ఏళ్ల వయసున్న వ్యక్తి పట్టాలు దాటుతుండగా ఢీకొని తీవ్ర గాయాలపాలై మృతి చెందినట్టు రైల్వే పోలీసులు తెలిపారు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

శెట్టిపేటలో వివాహిత హత్య



మృతురాలు నవ్య

నిడదవోలు, జూలై 21: నిడదవోలు మండలం శెట్టిపేట గ్రామానికి చెందిన కురసాల నవ్య (28) ఆదివారం తెల్లవారుజామున హత్యకు గురైంది. మృతురాలి తండ్రి యరగం శ్రీనివాస్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. పెరవలి మండలం అన్నవరప్పాడు గ్రామానికి చెందిన నవ్యతో శెట్టిపేట గ్రామానికి చెందిన తాపీ పని చేసే కురసాల చిరంజీవికి 12 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి ముగ్గురు కుమార్తెలు గీతిక(10), తేజశ్రీ(7), జాహ్నవి(4) ఉన్నారు. కొంత కాలంగా నవ్యను చిరంజీవి అనుమానంతో వేధిస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున టైలరింగ్ కత్తెరతో తన కుమార్తెను హత్య చేశాడని శ్రీనివాసు ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా నిందితుడు పరారీలో ఉన్నాడన్నారు. ఈ సంఘటనపై నిడదవోలు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపు చలో విజయవాడ

రాజమహేంద్రవరం సిటీ, జూలై 21: చలో విజయవాడను జయప్రదం చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకుడు కోరుకొండ చిరంజీవి తెలిపారు. ఈనెల 23న విజయవాడలో బీఆర్ అంబేడ్కర్ జాతీయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో హోటల్ ఐలాపురంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఎంపీ, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలను సత్కరిస్తున్నామన్నారు. ఈ మేరకు స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద సత్కార పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో తాళ్ళూరి బాబురాజేంద్రప్రసాద్, మోతా నాగలక్ష్మి, రఫాయేలు, తలారి జార్జ్, అజ్జరపు రమేష్ పాల్గొన్నారు.



తాళ్లపూడి: అన్నదేవరపేటలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి



నల్లజర్ల: గుండేపల్లిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి



ఉండ్రాజవరం: సూర్యారావుపాలెంలో రైతులతో మాట్లాడుతున్న బూరుగుపల్లి

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ముంపు పెరిగితే పునరావాస కేంద్రాలకు తరలించాలి
- ముంపు పొలాల్లో నీటిని తోడే చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ ప్రశాంతి
- గోపాలపురం, తాళ్లపూడి ముంపు ప్రాంతాల్లో పర్యటన

గోపాలపురం/తాళ్లపూడి, జూలై 21: వరద తీవ్రతకు అనుగుణంగా పునరావాస కేంద్రాల నిర్వహణకు, ప్రజలను తరలించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. ఆదివారం ఆమె సబ్‌కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ్‌తో కలిసి గోపాలపురం మండలం చిట్యాల, వెంకటాయపాలెం, చెరుకుమిల్లి, తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామాల్లో కొవ్వాడ కాలువ నీటితో ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొవ్వాడ కాలువ ద్వారా వరద ముంపుకు గురయ్యే ప్రాంతాలను ముందస్తుగా గుర్తించి అక్కడ తగిన భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. ముంపు పొలాల్లో నీటిని తోడే చర్యలు యుద్ధప్రతిపాదికన చేపట్టాలని, అవసరమైతే యంత్రాలను ఉపయోగించుకోవాలని ఆమె ఆదేశించారు. కొవ్వాడ కాలువ నుంచి పొలాల్లోకి నీరు చేరకుండా ఇసుక బస్తాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముంపుకు గురైన పంటలకు ఇన్‌పుట్ సబ్సిడీపై విత్తనాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, ఆ మేరకు క్షేత్రస్థాయిలో అధికారులకు, రైతులకు అవగాహన కల్పించాలని, భరోసా ఇవ్వాలని స్పష్టం చేశారు. అత్యవసరమైతే అన్నదేవరపేట పరిధిలోని జాన్‌పేటలో 50 కుటుంబాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకుని వరద తీవ్రతను ఎదుర్కోవడానికి మండల స్థాయి అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. అన్నదేవరపేట జడ్పీ హైస్కూల్లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వరద ప్రవాహం పెరిగితే అధికారుల సూచనల మేరకు ముంపు గ్రామాల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలి రావాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి డి.రాంబాబు, తహసీల్దార్లు వనజాక్షి, శ్రీనివాసరావు, ఎంపీడీవోలు రమేష్, టీవీబీ రమణ, వ్యవసాయాధికారి రాజారావు, టీడీపీ నాయకుడు అల్లూరి విక్రమాదిత్య, ఇరిగేషన్, సచివాలయ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

చెరువులను తలపిస్తున్న పంట పొలాలు

నల్లజర్ల, జూలై 21: ఏడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు మండలంలోని పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. పోతవరం, పోతినీడుపాలెం, చీపురుగూడెం గ్రామాల్లో వరద పోటు ఎక్కువగా ఉండడంతో వరి పంట నీట మునిగింది. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 1335 ఎకరాల వరి పంట నీట మునిగినట్టు వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. వేలకు వేలు పెట్టుబడి పెట్టి పంట వేశామని, వర్షాలకు నీట మునిగిపోయిందని, ప్రభుత్వం నష్ట పరిహారం అందజేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని గుండేపల్లిలో ఎర్ర కాల్వ ఉధృతి వల్ల మునిగిపోయిన పంటలను ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్యపడవద్దని, నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుని మళ్లీ సాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నియోజకవర్గంలో నీట మునిగిన పంటలను మూడు రోజులుగా పరిశీలించానని, ముంపుకు గురైన పంటలకు సంబంధించి అంచనా వేయమని వ్యవసాయ అధికారులకు చెప్పామన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది: బూరుగుపల్లి

ఉండ్రాజవరం, జూలై 21: భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు అన్నారు. మండలంలోని కాల్ధరి, సూర్యారావుపాలెం, పసలపూడి గ్రామాల్లో ఎర్రకాలువ ముంపుకు గురైన వరి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని, అధికారులు పంటనష్టాలను అంచనా వేస్తారన్నారు. గ్రామాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు వరద బాధితులకు అండగా నిలవాలని శేషారావు కోరారు. కార్యక్రమంలో కోమట్లపల్లి వెంకటసుబ్బారావు, టీడీపీ మండలాధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, ఈర్పిన సత్యనారాయణ, మద్దుకూరి శ్రీమన్నారాయణ, నందిప శ్రీనివాసు, బాబి రమేష్ పాల్గొన్నారు.



చాగల్లులో గుర్రపు డెక్క తొలగింపు పనులు పర్యవేక్షిస్తున్న ఎంపీడీవో బుజ్జి



నిడదవోలు: తాళ్లపాలెం పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న బాధితులు

కాలువల్లో పూడిక తీయకపోవడంతోనే ముంపు

చాగల్లు, జూలై 21: భారీ వర్షాలు కారణంగా కొవ్వాడ కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో కాలువ పరివాహక ప్రాంతాల్లోని వరిచేలు ముంపునకు గురయ్యాయి. ముంపునకు గురైన పొలాలను బీజేపీ నాయకులు పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కాలువ పూడికతీత పనులు చేపట్టకపోవడం, గుర్రపుడెక్క తొలగించకపోవడంతో వరద నీటితో పంట చేలు మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పరిమి రాధాక్రిష్ణ, మద్దిపాటి సురేష్, తాళ్ళూరి వరప్రద్, గ్రంది సుబ్బారావుగుప్త, కంచుమర్తి చినసుబ్బారావు, సతీష్, భూషణం తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఎడతెరిపిలేని వర్షాలు కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు పారిశుద్య పనులు వేగవంతం చేశారు. ఎంపీడీవో ఎస్.బుజ్జి, తహసీల్దార్ ఎం.సావిత్రి గ్రామాల్లో పర్యటించి డ్రైన్లు శుభ్రం చేయించడం, చెత్తకుప్పలు తొలగించడం వంటి పనులను దగ్గరుండి పంచాయతీ పారిశుద్య కార్మికులతో చేయించారు. ఉపాధిహామీ కూలీలతో కొవ్వాడ కాలువలోని గుర్రపుడెక్కను తొలగించేవిధంగా చర్యలు తీసుకున్నారు.

వరద ముంపులోనే తాళ్లపాలెం

నిడదవోలు, జూలై 21: మండలంలోని తాళ్ళపాలెం, తిమ్మరాజుపాలెం, కంసాలిపాలెం గ్రామాలు వరదనీటిలోనే నానుతున్నాయి. కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎర్రకాలువ వరదకు గ్రామాలు, పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. ఆదివారం నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఆర్‌వీ రమణనాయక్, మండల ప్రత్యేకాధికారి ఎ.దుర్గేష్, తహశీల్దార్ వి.నాగభూషణం, వరద ముంపు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. కంసాలిపాలెం, తాళ్లపాలెం గ్రామాల్లో మత్స్యశాఖ, అగ్నిమాపక శాఖకు చెందిన మూడు బోట్లను అందుబాటులో ఉంచారు. ముంపు గ్రామాల్లో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకొంటున్నట్టు తెలిపారు. పునరావాస కేంద్రాలను పరిశీలించారు.

నదిలో స్నానాలకు దిగవద్దు



కొవ్వూరు, జూలై 21: కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో పట్టణ పోలీసులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం కలెక్టర్ పి.ప్రశాంతి గోష్పాదక్షేత్రాన్ని సందర్శించి వరద ఉధృతిని పరిశీలించారు. ప్రవాహం ఉధృతంగా ఉన్నప్పటికీ భక్తులు స్నానఘట్టాల్లో పుణ్యస్నానాలు ఆచరించడం చూసి భద్రత ఏర్పాట్లు చేపట్టాలని మున్సిపల్, పోలీసు అధికారులను ఆదేశించారు. దీంతో సీఐ వి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో గోష్పాదక్షేత్రంలో వరద ఉధృతంగా ఉందని ఎవ్వరూ నదిలో దిగరాదని హెచ్చరిస్తూ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. స్నానఘట్టాల్లో దిగకుండా తాడును కట్టి, హెచ్చరిక బ్యానర్‌లు ఏర్పాటుచేసి పోలీసు పికెటింగ్ పెట్టారు.





తాడిమళ్లలో శాకాంబరమూర్తి అలంకరణలో నాగసాయిబాబా, పాలంగిలో ప్రత్యేక అలంకరణలో సాయిబాబా

గురుపౌర్ణమి వేడుకలు

- సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు

కొవ్వూరు, జూలై 21: గురుపౌర్ణమిని వేడుకలను ఆదివారం పలుచోట్ల భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. కొవ్వూరు గోష్పాదక్షేత్రంలోని సుందర సాయి ఆలయంలో కాకడ హారతి, వ్యాసపూజ, రుద్రాభిషేకం, అర్చనలు చేశారు. ద్విసభ్య కమిటీ సభ్యుడు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ రాధారాణి సాయిబాబాను దర్శించుకుని పూజలు చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. మండలంలోని ఆరికిరేవుల గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు గురు పూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.

నిడదవోలు: మండలంలోని తాడిమళ్ల గ్రామంలో నాగసాయిబాబాను శాకాంబరమూర్తిగా అలంకరించి విశేష పూజలు, పంచామృతాభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో బాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన అన్న సమారాధనలో 3000 మందికి పైగా భక్తులు పాల్గొన్నట్లు ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, మధు, కాగిత రామారావు, రామశేషు, శ్రీనివాస్ ఆలయ ప్రధానార్చకుడు కూచి సుబ్రహ్మణ్యం తెలిపారు.

తాళ్లపూడి: తాళ్లపూడి షిర్డీసాయి ఆలయంలో సింహాద్రి జనార్దనరావు ఆధ్వర్యంలో అర్చకుడు చెబోలు సుబ్రహ్మణ్యం కాకడ హారతి, పాల, అన్నాభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నక్కా అనూరాధ, నామన పరమేశ్వరరావు, నామన సుగుణ, ముత్యాలరావు సహా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నల్లజర్ల: మండలంలోని అనంతపల్లిలో షిరిడి సాయిబాబాకు ఐదు రకాల పండ్ల రసాలతో అభిషేకాలు చేశారు. ఫిన్లాండ్ దేశానికి చెందిన కేఎస్‌వీ సత్యనారాయణ, లక్ష్మి మంజూష దంపతులు పూజాధికాలు నిర్వహించారు. అన్నసమారాధన చేపట్టారు. కార్యక్రమాల్లో వేద పండితుడు శర్మ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వంకాయల వరకుమార్, నాగేంద్రరావు, నాగేశ్వరరావు, తాతిన గంగారావు, గంగాధరరావు, చెల్లరావు తదితర భక్తులు పాల్గొన్నారు.

పెరవలి: మండలంలోని కానూరు, తీపర్రు, పెరవలి గ్రామాల్లోని సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపారు. అన్న సమారాధనలు నిర్వహించారు. పలువురు భక్తులు బాబాను దర్శించుకున్నారు.

దేవరపల్లి: దేవరపల్లిలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజలు చేశారు. బాబాకు పంచామృత అభిషేకం, 108 రకాల పిండి వంటలతో నివేదన, లక్ష తులసిపూజ, గోదావరి జలాలతో అష్టోత్తర కళశాల అభిషేకం నిర్వహించారు. సాయంత్రం పురవీధుల్లో సాయి పల్లకిసేవ చేపట్టారు. గురుపూజోత్సవం, మహాలక్ష్మి హోమం, సౌందర్యలహరి పారాయణం చేశారు. అయ్యప్ప గురుస్వామి తీగల బాలరామయ్య, సంగీత విద్వాంసురాలు కేశిరాజు శారదాదేవి, వెంకటరాజ్‌కుమార్ దంపతులను ఆలయ కమిటీ సత్కరించింది. మహాలక్ష్మి హోమంలో సీహెచ్‌వీవీ హరినాథ్ దంపతులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: మండలంలోని పాలంగి, ఉండ్రాజవరం గ్రామాల్లో షిర్డీ సాయి ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు జరిపి, అన్నసమారాధన నిర్వహించారు. బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు. అలాగే మోర్త, వేలివెన్ను, కాల్ధరి తదితర గ్రామాల్లో ఆలయాల వద్ద గురుపౌర్ణమి జరిపారు.



దేవరపల్లిలో మహాలక్ష్మి హోమం



నల్లజర్లలో పూజలు చేస్తున్న సత్యనారాయణ దంపతులు



సాయిబాబాకు అభిషేకాలు చేస్తున్న నాయకులు

ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకాష్

విప్లవ రైతు, కూలీ ఉద్యమాలు నిర్మించాలి : టాన్యా



కౌన్సిల్‌లో మాట్లాడుతున్న ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షురాలు టాన్యా

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 21 : రాజమహేంద్రవరంలో జరుగుతున్న ఏఐకేఎంఎస్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడిగా టి.ప్రకాష్ ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యు.గనిరాజు, ఉపాధ్యక్షులుగా ఉదలయ్య సత్తెన్న, ఎండీపీ పోలమ్మ, కూర్మారావు, కోశాధికారిగా వి.చిట్టిబాబు ఎన్నికయ్యారు. జాతీయ అధ్యక్షురాలు పి.టాన్యా జాతీయ ప్రధాన కార్యదర్శి అశోక్ ఘోయల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విప్లవ రైతు, కూలీ ఉద్యమాలను ప్రతిఘటనా పోరాటాలను నిర్మించాలని నూతన కార్యవర్గాన్ని దిశా నిర్దేశం చేశారు. 1982 భూసంరక్షణ చట్టం అమలు చేయాలని, ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. మొత్తం 22 తీర్మానాలను ఆమోదించారు.

ఇగ్నో కోర్సుల్లో ప్రవేశానికి గడువు పెంపు

ద్వంద్వ డిగ్రీ పోగ్రాంలకు యూజీసీ ఆమోదం

రాజమహేంద్రవరం అర్బన్, జూలై 21: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో)లో ప్రస్తుత విద్యాసంవత్సరానికి (జూలై 2024 సెషన్) వివిధ దూరవిద్యా కోర్సులతో పాటు ఆన్‌లైన్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు గడువును జూలై 31వ తేదీ వరకూ పొడిగించినట్టు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని ఇగ్నో అధ్యయన కేంద్రం సమన్వయకర్త ఎంఆర్ గౌతమ్ తెలిపారు. యూజీసీ ద్వంద్వ డిగ్రీ పోగ్రాంలకు ఆమోదం తెలిపిందన్నారు. దీని ద్వారా విద్యార్థులు ఒకేసారి రెండు డిగ్రీలు చేయవచ్చని తెలిపారు. ఇగ్నో అందిస్తున్న అన్ని సర్టిఫికెట్, డిప్లమో, పీజీ డిగ్రీ, అన్ని పీజీ కోర్సుల్లో ఈ నెలాఖరు వరకూ ప్రవేశాలు లభిస్తాయని తెలిపారు. ఇగ్నో వెబ్‌సైట్‌లోని లింక్ ద్వారా అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. కొన్ని ఎంపిక చేసిన కోర్సుల్లో ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజు రాయితీ విశ్వవిద్యాలయం కల్పిస్తోందన్నారు.

బ్యారేజ్ వద్ద ఇరుక్కుపోయిన డ్రెడ్జింగ్ పడవ

- శనివారం రాత్రి గాయత్రి ర్యాంప్ నుంచి కొట్టుకొచ్చిన పడవ.. 1వ గేటు వద్ద మునక
- పడవను బయటకు తీసే ప్రయత్నాలు విఫలం
- పనులు నిలిపివేత.. నేడు మళ్లీ ప్రయత్నం



గేటు వద్ద మునిగిన ఇసుక పడవ

ధవళేశ్వరం, జూలై 21: ధవళేశ్వరం బ్యారేజీ వద్ద డ్రెడ్జింగ్ పడవ ఇరు క్కుపోయింది. గాయత్రి ఇసుక ర్యాంపు వద్ద లంగరువేసిన డ్రెడ్జింగ్ పడవ లంగరుతాడు తెగి గోదావరిలో వరదనీటి వేగానికి కొట్టుకు వచ్చి కాటన్ బ్యారేజ్ ఒకటవ గేటుకు అడ్డంగా మునిగిపోయి గేటును నియంత్రించడానికి అడ్డంకిగా మారింది.శనివారం రాత్రి 10 గంటల సమయంలో నీటపై తేలుతూ బ్యారేజ్ వద్దకు కొట్టుకువచ్చిన పడవను ఇరిగేషన్ లస్కర్లు గుర్తించి అధికారులకు సమాచారం అందించారు. ఆ సమయంలో పడవ సొంతదారులు వచ్చి ఆ ప్రాంతంలోని గేట్లను దించితే ఒడ్డుకు లాక్కుంటామని కోరారు. గోదావరి ఉధృతంగా ఉండడంతో వల్ల రాత్రి సమయంలో గేట్లను దింపడానికి అధికారులు నిరాకరించారు. పడవ గేట్ల వద్ద కాంక్రీట్ పిల్లర్‌ను ఢీకొనడంతో కన్నం పడి నావలోకి నీరు చేరి ఆదివారం ఉదయానికి గేటుకు అడ్డంగా మునిగిపోయింది. స్థానిక మత్స్యకారులు సహాయంతో నావను బయటకు లాగడానికి ఇరిగేషన్ అధికారులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో కలెక్టర్ ప్రశాంతి ఆదేశాలతో ఎన్డీఆర్ఎఫ్ బృందంవచ్చి పరిశీలించింది. సాయంత్రానికి భారీ క్రేన్‌ను రప్పించి పడవను బయటకు తీయడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. చీకటి పడడంతో పనులు నిలిపివేశారు. నీటమునిగిన పడవ ఖరీదు రూ.15 లక్షలు ఉంటుందని సమాచారం. సోమవారం ఉదయం పడవను బయటకు తీసే పనులు చేపట్టనున్నారు.

ఉధృతంగా గోదావరి

గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ఎగువన నుంచి వరద ప్రవాహానికి తోడు దిగువన కుంట వద్ద ఉపనది సబరి నుంచి వరదనీరు గోదావరిలో కలుస్తుండడంతో ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక దిశగా నీటి మట్టం పెరుగుతోంది. దీంతో కాటన్ బ్యారేజ్ మొత్తం గేట్లను పూర్తిగా ఎత్తివేసి(ఆల్‌క్లియర్ పొజిషన్) ఎగువ నుంచి వస్తున్న నీటిని వస్తున్నట్టే దిగువకు విడుదల చేస్తున్నారు. ఆదివారం సాయంత్రానికి కాటన్ బ్యారేజ్ నుంచి 7,72,371 క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తోంది. ఈ సమయంలో నీటి మట్టం 10.10 అడుగులుగా నమోదయింది. నీటిమట్టం వేగంగా పెరుగుతుండడంతో సోమవారం నాటికి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 11.75 అడుగులకు నీటి మట్టం చేరవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఎగువన భద్రాచలం వద్ద నీటి 42.50అడుగులుగా నమోదయింది. మరో అర అడుగు మేర నీటి మట్టం పెరిగి 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు.

సినిమా గైడ్

కొవ్వూరు

యువరాజ్‌మాల్ వై.స్క్రీన్1	కల్కి
వై.స్క్రీన్2	భారతీయుడు-2
దేవిశ్రీ(గాయత్రి: ప్రభుత్వ జూనియర్ కళాశాల	
అనన్య	భారతీయుడు-2
నిడదవోలు	
వీ మ్యాక్స్	డార్లింగ్
రాధాకృష్ణ	కల్కి
శ్రీగణపతి	భారతీయుడు-2
దేవరపల్లి	
శ్రీరామ్ సినీ మ్యాక్స్	కల్కి
శ్రీరామ్ సినీ మ్యాక్స్	కల్కి
నల్లజర్ల	
శ్రీలక్ష్మి మల్టీప్లెక్స్ స్క్రీన్1	భారతీయుడు-2
స్క్రీన్ 2	కల్కి
శ్రీనివాస	---